తీన్మార్
తెలుగు దినపత్రిక

## పోరాట పటిమ తగ్గలేదు..

ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధాన్ని ప్రారంభించి ఏడాది పూర్తిఅయినా ఇంకా విరమించలేదేమని ప్రశ్నించుకుం టున్న జనం ఆకలిపై, అసమానతలపై అన్యాయాలపై ఎన్నాళ్ళు యుద్ధంసాగించాలో ఆలోచించడం లేదు, ప్రశ్నించుకోవడం లేదు. ఇలాంటి ప్రశ్నల వేస్తే పాలకుల కు ఆగ్రహం కలుగుతుంది. ఎక్కడో జరుగుతున్న యుద్ధం గురించి ప్రశ్నలు వేసుకోవడం వల్ల ఎవరికీ ఎటువంటి ప్రమాదం ఉండదు.నిజానికి ఇది ఆ రెండు దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కాదు.యావత్ మానవాళిపై జరుగుతున్న యుద్ధం.మనిషిలో ఆధిప త్య ధోరణులు తొలగే వరకూ యుద్ధాలు జరుగుతూనే ఉంటాయి. తమ భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవ డం కోసం యుద్ధాన్ని ప్రారంభించామని రష్యా అంటూండగా తమ ప్రాదేశిక సరిహద్దులను రక్షించుకోవ డానికి యుద్ధం చేస్తున్నామనిమ ఉక్రెయిన్ చెబుతోంది. ఇందులో ఎవరి వాదన వారికి న్యాయంగా కనిపిస్తుంది. సామాన్యులకు ఇవేమీ అవసరం లేదు.సమస్యలు లేకుం డా తమ జీవితాలు సాఫీగా, సజావుగా జరగాలని వారు కోరుకుంటారు. అన్ని దేశాల్లో సామాన్యుల ఆలోచనలు, అభిప్రాయాలూ ఒకేలా ఉంటాయి. జీవితం పరుగు పందెంలా తయారైనప్పుడు మనిషి తనకుటుంబ అవస రాలను సమకూర్చుకోవడం నిత్యం పోరాటం చేస్తూనే ఉన్నాడు. ఇది కూడా ఒక యుద్ధమే.నిత్యావసర వస్తువు ల ధరలు పెరగడానికి ప్రభుత్వమే కారణ మని వినియోగ దారులంటూ ఉంటారు వినియోగదారులలో పొదుపు లేకపోవడం వల్ల,అవసరానికి మించి ఖర్చు చేయడం వల్ల,వృధా వల్ల ధరలు పెరిగిపోతున్నాయని ప్రభుత్వా లు అంటూంటాయి.అదీ కరెక్టే,ఇదీ కరెక్టే.ఉక్రెయిన్ పై రష్యా దాడి వంటి విపరిణామాల వల్ల ధరలు పెరుగుతు న్నాయంటే అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది దీనిని నివారించలేమా అంటే ఇందుకు రష్యాయే సమాధానం చెప్పాలి.మూడు దశాబ్దాల క్రితం కోల్పోయినతన భూభాగాలను తిరిగి దక్కించుకోవడం కోసం రష్యా ఇప్పుడు యుద్ధాన్ని ప్రారంభించడానికి పశ్చిమ దేశాల కవ్వింపు ధోరణులే కారణమని అంటోం ది. ఉక్రెయిన్‌ల స్వతంత్రతను దెబ్బతీయడానికి రష్యా ప్రయత్నిస్తున్నందు వల్లనే ఆ దేశానికి తాము సాయం అందిస్తున్నామని అమెరికా సహా పశ్చిమ దేశాలంటు న్నాయి. నిజానికి ఇది యుద్ధం వరకూ వెళ్ళాల్సిన సమస్యకాదు. సామరస్యంగా కూర్చుని చర్చించుకోవ ల్సిన సమస్య. ఈవిషయంలో అటు అమెరికా,ఇటు రష్యా మొండిగానూ, వితండంగానూ వాదిస్తున్నాయి. అప్పటికీ అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా,ఒక నాడు అగ్రరాజ్య ప్రాభవాన్ని అనుభవించిన రష్యా రెండూ కూడా సంఘర్షణ ధోరణులను విడనాడకపోవ డం వల్ల పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. వైరివర్గా లు సంఘర్షణకు దిగినప్పుడు వాటి మధ్య సామరస్యం కుదర్చాల్సిన సంస్థలు, లేదా వ్యక్తులు చేతగానితనంతో వ్యవహరిస్తున్నందువల్ల రావణ కాష్టంలా ఈ ఘర్షణలు కొనసాగుతూనేఉంటున్నాయి. ఐక్యరాజ్యసమితి తన ప్రాభవాన్నికోల్పోయింది. సమితి మాటేశిరోధార్యంగా పాటించే రోజులు పోయాయి. సమితిలో భద్రతా మండ లిలో వీటో హక్కును అమెరికా, చైనా, రష్యా తదితర దేశాలు తమ ఆధిపత్యాన్ని నిలుపుకోవడానికి ప్రయత్నిస్తున్నాయే తప్ప విశ్వశాంతి కోసం కృషి చేయడం లేదు. ఆనాడు వియత్నాం యుద్ధం సమయంలోనూ, తర్వాత ఇరాన్, ఇరాక్‌ల మధ్య జరిగిన యుద్ధం సమయంలో నూ, అఫ్ఘనిస్తాన్ యుద్ధ సమయంలోనూ ఐక్యరాజ్య సమితి ప్రేక్షక పాత్రే వహించింది.ఇప్పుడు కూడా అదే పాత్రపోషిస్తోంది. ఉక్రెయిన్‌పై దాడి మొదలైన నాటి నుంచి తన వీటో హక్కును రష్యాకు అనుకూలంగా ఉప యోగిస్తూ వచ్చిన చైనా ఇప్పుడు కొత్తగా రాజీ కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఉక్రెయిన్‌పై దాడి ప్రారం భమై ఏడాది పూర్తి అయిన సందర్భంగా అమెరికా కొత్త గా ఆంక్షలు ప్రకటించింది.మరో వంక ఉక్రెయిన్ అధ్యక్షు డు జెలెన్స్కీ ఏడాది గడిచినా తమ పౌరుల్లో ఏమాత్రం చేవ తగ్గలేదనీ, అంటే ఇందుకు రష్యాయే సమాధానం చెప్పాలి.మూడు దశాబ్దాల క్రితం కోల్పోయినతన భూభాగాలను తిరిగి దక్కించుకోవడం కోసం రష్యా ఇప్పుడు యుద్ధాన్ని ప్రారంభించడానికి పశ్చిమ దేశాల కవ్వింపు ధోరణులే కారణమని అంటోం ది. ఉక్రెయిన్‌ల స్వతంత్రతను దెబ్బతీయడానికి రష్యా ప్రయత్నిస్తున్నందు వల్లనే ఆ దేశానికి తాము సాయం అందిస్తున్నామని అమెరికా సహా పశ్చిమ దేశాలంటు న్నాయి. నిజానికి ఇది యుద్ధం వరకూ వెళ్ళాల్సిన సమస్యకాదు. సామరస్యంగా కూర్చుని చర్చించుకోవ ల్సిన సమస్య. ఈవిషయంలో అటు అమెరికా,ఇటు రష్యా మొండిగానూ, వితండంగానూ వాదిస్తున్నాయి. అప్పటికీ అగ్రరాజ్యంగా కొనసాగుతున్న అమెరికా,ఒక నాడు అగ్రరాజ్య ప్రాభవాన్ని అనుభవించిన రష్యా రెండూ కూడా సంఘర్షణ ధోరణులను విడనాడకపోవ డం వల్ల పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. మరింత సంకల్ప దీక్షతో పోరాటం సాగి స్తున్నారనీ, ఇదే దీక్షను కొనసాగిస్తారని ప్రసార మాధ్యమాల ద్వారా తెలియజేశారు. యుద్ధం ఆగలేదు. యుద్ధోన్మాదం ఆగలేదు.పోరాట పటిమ సన్నగిల్లలేదు.

# కుసుమ సాగుపై అవగాహన మరియు విత్తనాల పంపిణీ

జయశంకర్ భూపాలపల్లి, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): వ్యవసాయ శాఖ జయశంకర్ భూపాలపల్లి జిల్లా మరియు సేవా స్ఫూర్తి ఫౌండేషన్ అద్వర్యంలో జిల్లాలో నునె గింజల సాగు ప్రోత్సహించడంలో భాగంగా భారతీయ నూనె గింజల పరిశోధన స్థానం రాజేంద్రనగర్ హైదరాబాద్ వారి సహకారంతో నీలంపల్లి గ్రామం రైతులకు కుసుమ సాగు మరియు సాగులో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్యం , తెగుళ్ల నివారణకు తీసుకోవాల్సినచర్యలపై జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనేజర్ గొల్లపెల్లి రత్నాకర్ అవగాహనా కల్పించడం జరిగింది. 25 మంది రైతులకు ఒక్కొక్కరి ఒక ఎకరానికి సరిపడ ఐఎస్ఎఫ్ 764 రకం కుసుమ విత్తనాలు మరియు విత్తనశుద్ధి కోసం ట్రైకోడెర్మ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, విస్తరణ అధికారి పృథ్వీ మరియు రైతులు పాల్గొన్నారు.





**కుసుమ సాగు:** కుసుమ రభీలో సాగు చేసే నూనె గింజ పంట. ఈ పంట దిగుబడి లో ప్రపంచంలో మనదేశం మొదటి స్థానంలో ఉంది. దీని నునేలో లినోలిక్ ఆసిడ్ ఉండడం కోసం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. అలాగే దీని ఆకులు ఆకుకూర గాను పూ రెమ్మలు వివిధ రకాల ఔషదాల తయారీలో మరియు తేనీరు తయారీ ఉపయోగిస్తారు.

**నేలలు:** లోతైన తేమ నిలిచి ఉండే నల్ల రేగడి నేలలు అలాగే నీటి వసతి గల ఎర్ర నేలల్లో కూడా సాగు చేయ వచ్చు. అమ్ల తత్వం ఉన్న భూములు ఈ పంట కు పనికి రావు.

**నేల తయారి:** ఖరీఫ్ సీజన్ లో పంట విత్తని భూముల్లో 3-4 సార్లు గుంటకతో దున్నడం వలన వర్షపు నీరు భూమిలోకి ఇంకుతుంది.

**విత్తు సమయం:** సెప్టెంబర్ రెండవ వారం నుండి అక్టోబర్ చివర వారం వరకు విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు:** ఎకరానికి నాల్గు కిలోలు

**విత్తే దూరం:** వరుసల మధ్య 45 సెం.మీ మొక్కల మధ్య 20 సేం. మీ దూరం లో విత్తుకోవాలి. మొలకెత్తిన 25 నుండి 45 రోజుల్లో రెండు సార్లు కలుపు తీసి కుదురు కు ఒక మొక్క ఉంచి మిగిలన మొక్కలు తీసి వేయాలి. రెండవ సారి కలుపు తీసిన తర్వాత దంతి తోలడం వలన నేల తేమను కోల్పోకుండా ఉంటుంది.

**ఎరువులు:** పశువుల ఎరువు ఎకరానికి 2 టన్నులు వేయుట మంచిది. మట్టి పరీక్ష చేసి పోషక స్థాయి పరీక్షించి ఎరువులు వేయడం మంచిది. 25 గ్రాముల అజటో బాక్టర్ కలిపి శుద్ధి చేసినట్లైతే సిఫారసు చేసిన నత్రజని 50శాతం అదా చేయ వచ్చు. ఎకరానీ 6-1 2కిలోలు గంధకం వేసినట్లైతే అధిక దిగుబడి పొంద వచ్చు.

**నీటి యాజాన్యం:** విత్తే సమయంలో నేల లోని తేమ మొలకలకు సరిపోదు అనుకున్నట్లైతే తేలికపాటి నీటి తడి ఇవ్వడం మంచిది. పూత దశలో ఒక నీటి తడి ఇవ్వడం మంచిది.

**ఆంతర పంటలు:** శనగ కుసుమ 3:1 నిష్పత్తి లో ధనియాలు కుసుమ 3:1 నిష్పత్తిలో వేసుకోవచ్చు

దిగుబడి: వర్షాధార పంట అయితే 3-4 క్వింటాలు నీటి ఆధారిత పంట అయితే 5-6 క్వింటాలు, దిగుబడి పొందవచ్చు. అదనంగా 25-30కిలోల పూల రెమ్మలు పొందవచ్చు.

# పెంచిన వేతనాలు ఏరియర్స్ తో సహా చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుంది

**- ఖాళీ ప్లేట్లు మోగిస్తూ నిరసన**


**- సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ మద్దతు**

నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు ముఖ్యమంత్రి గౌరవ వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిన నాటి నుండి ఏరియర్స్ తో సహా కలిపి వేతనాలు చెల్లించే వరకు సమ్మె కొనసాగుతుందని తెలంగాణ ఆల్ హమాలి ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దండంపెల్లి సత్తయ్య, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో ని జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మికుల నిరవధిక సమ్మె శనివారానికి 10వ రోజుకు చేరుకున్నది. కార్మికుల పట్ల ప్రభుత్వం తీరుపై కార్మికులతో కలిసి ఖాళీ ప్లేట్లు మోగిస్తూ నిరసన తెలియజేశారు. అధికారులు కార్మికుల ఖాతాలో పెంచిన వేతనాలు, బిల్లులు పడుతున్నాయని మీరు పనిలోకి రావాలని కార్మికులపై పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. ఏ ఒక్కరి ఖాతాలో కూడా వేతనాలు జమ కాలేదని వేతనాలు బిల్లులు పడే వరకు వంట బంధు ఉంటుందని బెదిరింపులకు భయపడేది లేదని హెచ్చరించారు. సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగుతుందని తెలియజేశారు. అనేక పోరాటాల ఫలితంగా ప్రభుత్వం ఇప్పుడు ఇస్తున్న వేతనానికి అదనంగా 2000/ రూపాయల వేతనం పెంచుతున్నట్లు ప్రకటించిందని మొత్తం కలిపి 3000/ రూపాయలతో ఎలా బ్రతకాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ప్రకటించిన నాటినుండి ఏరియర్స్ తో సహా కలిపి వేతనాలు చెల్లించాలని పని ప్రదేశాలలో మౌలిక వసతులు కల్పించాలని కొత్త మెనూ ఉదయం అల్పాహారాన్ని స్వాగతిస్తున్నామని కానీ కార్మికులకు పని భారం పెరిగినందున కనీస వేతనం అమలు చేయాలని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణ





మెనూ ఛార్జ్ పెంచాలని, అంగన్వాడీ కేంద్రాల మాదిరిగా ప్రభుత్వమే గుడ్లు సరఫరా చేయాలని, కాటన్ దుస్తులు యూనిఫామ్ గా ఇవ్వాలని, వంటకు సరిపడా వంటగ్యాసును పూర్తిగా ఉచితంగా ఇవ్వాలని, కార్మికులకు ప్రమాద బీమా, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, మధ్యాహ్న భోజనం పథకాన్ని స్వచ్ఛంద సంస్థలకు ఇచ్చే ఆలోచనను విరమించుకోవాలని, కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్మికుల ఖాతాలో వేతనాలు పెండింగ్ బిల్లులు కొత్త మెనుకు బడ్జెట్ ప్రకటించేంతవరకు సమ్మె కొనసాగుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాలు కూడా తమ హక్కుల కోసం అనేక పోరాటాలు చేసిన సందర్భం ఉన్నదని కొంతమంది ఉపాధ్యాయులు అత్యుత్సాహంతో అతి తక్కువ వేతనం రోజువారి కూలీ 33/రూపాయలకు పని చేస్తున్న కార్మికులపై ఒత్తిడి పెంచి భయాందోళనలకు గురి చేయడం సరైనది కాదన్నారు. కార్మికులకు సహకరించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు టీఎస్ యుటిఎఫ్ మద్దతు జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు మధ్యాహ్న భోజన కార్మికులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న నిరవధిక సమ్మె కు తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు తెలిపారు. డీఈఓ ఆఫీస్ ముందు జరుగుతున్న నిరవధిక సమ్మె శిబిరానికి శనివారం హాజరై మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలు ఇస్తూ పని భారం పెంచుతూ వెట్టిచాకిరి చేయించుకోవడం సరైన పద్ధతి కాదని, కనీస వేతనం రూ.26,000/- ఇవ్వాలని, వంట సరుకులు అన్ని ప్రభుత్వమే సరఫరా చేయాలని, కార్మికులకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, యూనిఫామ్, ప్రొసీడింగ్ ఆర్డర్లు, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మీ పోరాటాలకు టీఎస్ యుటిఎఫ్ ప్రత్యక్షంగా పాల్గొంటూ మద్దతు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన జిల్లా సహాయ కార్యదర్శి అల్లి అనురాధ, జిల్లా నాయకులు దొడ్డి ఆండాలు, రమణ, దండ పుష్పలత, వేముల ఇంద్ర, బొజ్జ అలివేలు, ఏకుల మహేశ్వరి, పందుల ముత్యాలి, కత్తుల రమణమ్మ, వంగూరి బేబమ్మ, కాశమ్మ, జాకటి లక్ష్మమ్మ, కొండ రాములమ్మ, జానమ్మ, చిన్నాల వెంకటమ్మ జడల నిర్మల, మేడి శంకరమ్మ, సింగపంగ కలమ, తదితరులు పాల్గొన్నారు.



# గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు

**- నిరసన తెలిపిన బిజెపి నాయకులు**



రాజాపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని పేదలను అర్హులను వదిలి ధనవంతులకు బిఆర్ఎస్ కండువా వేసుకున్న వారికి కట్టబెట్టారని ఆగ్రహిస్తూ శనివారం రాజపేటలో బిజెపి ఆధ్వర్యంలో మహిళలు భారీగా నిరసన ప్రదర్శన నిర్వహించి తమ బాధను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొదటగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ప్రదర్శన ప్రారంభించారు. ప్రధాన వీధుల గుండా నినాదాలు చేస్తూ బిజెపి జెండాలు చేత పట్టుకొని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మహిళలు తమ బాధను వ్యక్తం చేస్తూ టిఆర్ఎస్ ప్రభుత్వ తీరును చేస్తున్న అక్రమాలను తెలియజేశారు. మహిళా ఓటు ఎంతో ప్రాధాన్యమైందని ఓటు అనే వజ్రాయుధంతో కేసీఆర్ ప్రభుత్వం మెడలు వంచి గద్దె దించాలని పాల్గొన్న బిజెపి నేతలు కోరారు. బతుకమ్మ చీరల పేరుతో నిధుల దుర్వినియోగం జరిగిందని ముఖ్యమంత్రి కేసీఆర్ భార్య, కల్వకుంట్ల కవిత, గొంగిడి సునీతలు ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలు కట్టుకొని పండుగలో పాల్గొనాలని సవాల్ విసిరారు. అధికార పార్టీ చేస్తున్న అక్రమాలు, అన్యాయాలు తప్పులను ప్రశ్నించాలనుకుంటే కేసులు అరెస్టులు చేస్తున్నారని వివరించారు. యాదగిరిగుట్ట- రాజాపేట రోడ్డు దుస్థితి వల్ల ప్రజలు ప్రయాణికులు బంధువులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అయినా చీమ కుట్టినట్లైనా లేదన్నారు. ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు అయినా ఎదుర్కొంటామని వారు చెప్పారు. ప్రధానమంత్రి పసుపు బోర్డు మంజూరు చేయడం పట్ల తెలంగాణ ప్రజలకు ఎంతో మేలు జరిగిందని, ప్రధానికి కృతజ్ఞతలు చెబుతూ ఆయన చిత్రపటానికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. మొదటగా రాజపేట మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ గా బయలుదేరి గాంధీ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఇళ్లు లేని నిరుపేదలందరికి గృహలక్ష్మీ పథకాన్ని వర్తింపజేయాలని, బిసిలందరికి బిసి బంధును అమలు చేయాలని, దళితులందరికి దళితబంధు పథకాన్ని అమలుచేయాలని, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి మండల తహశీల్దార్ కి మెమోరాండం అందజేశారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఊట్కూరి అశోక్ గౌడ్, మండల అధ్యక్షుడు కాయితి బాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు మెండు భగవాన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్ధేశ్వర్, రాజపేట ఎంపిటిసి దాచేపల్లి రాజు, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు బూర్గు రాణి, నేమిల సర్పంచ్ మమత రమేష్, పాలచైర్మన్ గాండ్ల నర్సింగ రావు, బూరుగు శేఖర్ రెడ్డి, గణేష్ నాయక్, బర్మా శ్రీశైలం, పారుపల్లి సంజీవరెడ్డి, చెలమలపల్లి లక్ష్మణ్, మండల నాయకులు, శక్తి కేంద్ర ఇంఛార్జీలు, బూత్ అధ్యక్షులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్నిక

**- గుండాల యాదయ్య గౌడ్ ను నియమిస్తూ రాష్ట్ర కమిటీ ఆదేశాలు, ఉత్తర్వులు**

**- నియామక పత్రం అందజేసిన జిల్లా అధ్యక్షులు పరిటాల రవి గౌడ్**

భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గా గుండాల యాదయ్య గౌడ్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పరిటాల రవి నియామక ఉత్తర్వులు జారీ చేయగా, నియామక ఉత్తర్వులు ఆమోదిస్తూ రాష్ట్ర అధ్యక్షులు సింగం సత్తయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి మ్యారగొని బుచ్చయ్య గౌడ్‌లు యాదయ్య గౌడ్ కి నియామక పత్రం అందజేశారు. అనంతరం యాదయ్య గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి జిల్లా ప్రధాన కార్యదర్శి గా నియమించినందుకు, నా నియా మకానికి సహకరించిన ప్రతి ఒక్క గౌడ బందవుడికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తూ, గీత కార్మికుల సమస్యలు, గౌడ కులస్తుల అణిచివేత గురి చేస్తున్న వైఖరి ఎండగడుతూ, సమస్యల పరిష్కారం దిశగా పనిచేస్తూ, సంఘం నియమ నిబంధనలు పాటిస్తూ, గౌడ కులస్తుల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ, సుర్వి హరిబాబు గౌడ్, కునూరి సుధాకర్ గౌడ్, దంతూరి నర్సింహా గౌడ్, కూనూరి శ్రీదర్గ గౌడ్ ,కూనూరి రమేష్‌గౌడ్, ఎర్ర సత్తయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# చలో అలంపూర్



రాజాపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం, మందకృష్ణ మాదిగ మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర కు, ఎంఈఎఫ్, రాజపేట మండల కన్వీనర్ ఇంజ మహేష్ మాదిగ ఆధ్వర్యంలో బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, ఇంజ స్టీవెన్ మాదిగ, చేర్యాల నాగయ్య మాదిగ, ఎంఎస్ఎఫ్ నాయకులు, ఇంజ కార్తీక్ మాదిగ, కన్నారపు అశోక్ మాదిగ, తదితరులు బయలుదేరారు.

# అమ్మనబోలు మండలాన్ని యాదాద్రి జిల్లాలో కలపాలి

**– మండల తహశీల్దార్ కు వినతి పత్రం అందజేత**






రామన్నపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): కొత్తగా ఏర్పాటు చేసే అమ్మనబోలు మండలాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో కలపాలని కుంకుడుపాముల గ్రామానికి చెందిన యువకులు శనివారం తహశీల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ యువత మాట్లాడుతూ కుంకుడుపాముల, అమ్మనబోలు, సూరారం, తుర్కపల్లి, పల్లెపహాడ్, ఉప్పులంచ, రామాంజపురం, బెండలపహాడ్ గ్రామాలను కలుపుతూ అమ్మనబోలు మండలం ఏర్పాటు చేయడం చాలా సంతోషం, కాని నూతన మండలాన్ని యాదాద్రి భువనగిరి జిల్లాలో కలిపే విధంగా ప్రతిపాదనలు పంపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యువకులు, నాయకులు బొక్క జగన్మోహన్ రెడ్డి, గడ్డం శ్రీనివాసులు, భోగ లవ, గడ్డం శ్రీకాంత్, పులిగిల్ల నరేష్, మిట్టగడుపుల యోగేష్, గడ్డం రాములు, చిల్లర గణేష్, వలిగొండ పరుశు రాములు, పులిగిల్ల మచ్చగిరి, మిరియాల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# లింగారంతండా రోడ్లకు మహర్దశయ

***– 2 కోట్ల 60 లక్షల రూపాయల బిటి రోడ్లకు నిధులు మంజూరు***

***– శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి***





పాలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): గ్రామాల అభివృద్దే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదటి ప్రాధాన్యం అని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. శనివారం కూసుమంచి మండలం, లింగారంతండా గ్రామ పంచాయితీ నుండి ప్రక్క గ్రామాలైన గట్టు సింగారం గ్రామాన్ని కలిపే లింక్ రోడ్ కు 1 కోటి 70 లక్షలు, లింగారం తండా – గన్యా తండాను కలిపే మరో లింక్ రోడ్కు 90 లక్షల రూపాయలు ఐటీడీఏ ఎస్టిడిఎఫ్ ద్వారా నిధులు మంజూరు అయిన బీటీ రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కందాళ శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కోసం తమ గ్రామానికి విచ్చేస్తున్న ఎమ్మెల్యే కందాళకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎన్నో ఏళ్ల నాటి గ్రామస్తుల కోరిక నెరవేరడంతో ఎమ్మెల్యే కందాళకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏఈ మూర్తి, డీసీసీబీ డైరెక్టర్ ఇంటూరి శేఖర్, ఎంపీపీ భానోత్ శ్రీనివాస్ నాయక్, గ్రామ సర్పంచ్ భానోత్ నాగేశ్వరరావు, వార్డ్ నెంబర్ వడిత్య బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు



వెంకటాపూర్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): రైతులు ఆయిల్ పాం సాగు చేయడం వలన అధిక లాభాలు పొందవచ్చునని ములుగు డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ కంటే శ్రీపాల్ అన్నారు. శనివారం వెంకటాపూర్ మండలంలోని నర్సాపురం క్లస్టర్ పరిధిలోని పాపయ్యపల్లి గ్రామ శివారులోని పొలాల రాజిరెడ్డి ఆయిల్ పామ్ క్షేత్రాన్ని మండల వ్యవసాయధికారినీ కల్యాణి సమక్షంలో సందర్శించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎస్సి ఎస్టీలకు 100శాతం, బీసీ లకు 90శాతం , మరియు oc లకు 80శాతం సబ్సిడీ అందిస్తుందని తెలియజేయడం జరిగింది. ఆయిల్ పామ్ పంట పై ఆసక్తి ఉన్న రైతులు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించ గలరు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాస, ఆయిల్ పామ్ రైతు రాజిరెడ్డి, పాల్గొన్నారు.

# సంక్షేమ పతకాలల్లో అన్ని వర్గాలకు న్యాయం

**– బిఆర్ఎస్ తోనే సాధ్యం**

**– ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి**

**– బిఆర్ఎస్ లో చేరిన యాదవ సంఘ పెద్దలు**



యాచారం, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, యాచారం మండలంలోని మాల్ గ్రామం నుండి 20 మంది యాదవ సంఘం పెద్దలు భారత రాష్ట్ర సమితి పార్టీలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అడగకుండానే ఎన్నో అద్భుత పథకాలు పకడ్బందీగా ప్రవేశ పెట్టి, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కర్నాటి రమేష్ గౌడ్, జడ్పిటిసి జంగమ్మ యాదయ్య, నాయకులు సుబ్బాని, మహేష్ గౌడ్, నల్లవెల్లి జంగయ్య, కల్లూరి శివ, మంధడి ప్రశాంత్ రెడ్డి, గెనమోని రమేష్, వేముల శ్రీకాంత్, గిరి సోమేష్, చిన్నోల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఎర్రబెల్లిని ఎన్నికల్లో పోటీకి అనర్హుడిగా ప్రకటించాలి

**మంత్రి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ హస్తం**

**కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసిన డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్**



హైదరాబాద్, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే గడువులోగా పథకాలన్నింటికీ లబ్ధిదారులుగా బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసే వారిని ఎంపిక చేయాలనిహా పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు టెలికాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు ఇవ్వడం అధికార దుర్వినియోగానికి పాల్పడడమేనని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఖండించారు. ఈ మేరకు శనివారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తూ,లేఖ విడుదల చేశారు. మంత్రి ఎర్రబెల్లి వ్యాఖ్యల వెనుక ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తం ఉన్నట్లు ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ఏకగ్రీవంగా మద్దతు తెలిపే గ్రామాలల్లో దళితబంధు కేటాయించి ఎన్నికల్లో అవినీతికి పాల్పడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపని ప్రజల మధ్య కుల, మత విద్వేషాలు, హింసలు సృష్టించేలా వివాదాస్పదంగా లబ్ధిదారుల జాబితాను ఎంపిక చేసి విడుదల చేయాలని ఎన్నికల్లో గెలవాలని పబ్బం గడుపుకునే ప్రయత్నాలు మానుకోవాలని అన్నారు. మంత్రి ఎర్రబెల్లి వ్యాఖ్యలను తీవ్రంగా పరిగణించి తక్షణమే కేంద్ర ఎన్నికల సంఘం విచారణ జరిపి చర్యలు తీసుకొని,వచ్చే ఎన్నికల్లో పోటీ చేయకుండా అనర్హుడిగా ప్రకటించాలని కోరారు. అందంగా ఉన్న తెలంగాణలో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్న బీఆర్ఎస్ నీచపు బుద్ధి మానుకోవాలని హితవు పలికారు. మంత్రి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ప్రజా ప్రాతినిధ్య చట్టం–1951, ఇండియన్ పీనల్ కోడ్– 1860 ఉల్లంఘించడమేనని అన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు నిష్పక్షపాతంగా, ప్రశాంతంగాహా జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# దివ్యాంగులకు నూతన పెన్షన్ అర్హత పత్రాలు పంపిణీ

**– అందజేసిన ఎమ్మెల్యే కందాళ**

**– దేశంలో అత్యధిక పింఛన్లు ఇస్తున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే**







పాలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలో గల 6868 మంది ఫిజికల్లీ హ్యాండీక్యాప్డ్ లబ్ధిదారులకు నూతన పెన్షన్ విధానం కింద రూ. 4000/– రూపాయల పెన్షన్ అందుకోవడానికి అర్హత పత్రాలను పాలేరు ఎమ్మెల్య కందాళ ఉపేందర్ రెడ్డి లబ్ధిదారులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా దివ్యాంగుల సమగ్రాభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది అని, భారతదేశంలోనే కాదు ప్రపంచంలోనే మరక్కడ లేనటువంటి సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రం అందజేస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దేనినైనా ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడుతున్నారో గమనించి, సరైన నిర్ణయం తీసుకుంటారని కొని యాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు భానోత్ శ్రీనివాస్ నాయక్, బొడ మంగిలాల్, లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తనా నియమావళినిపకడ్బందీ గా అమలు చేయాలి

**జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**



ములుగు, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): ఎన్నికల ప్రవర్తనా నియమావళినిపకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల నిర్వహణ పై ఏఈఆర్ఓలు, ఎక్సైజ్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో విద్యుత్తు, టాయిలెట్లు, మంచినీరు, ఫర్నిచర్, వసతులు పూర్తి అయ్యేలా సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్రమంగా మద్యం తరలింపు, గుడుంబా తయారి, బెల్ట్ షాపులు నడిపిన వారిపై కేసు నమోదు చేయాలని ఎక్సైజ్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉండే సిబ్బంది అందరూ కమిషన్ ఆధీనంలో పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నోటిఫికేషన్ వెలువడిన వెంటనే ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని కాబట్టి ఎలక్షన్ ప్రశాంతంగా ముగిసేందుకు సిబ్బంది పనిచేయాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది సమన్వయంతో సమస్యలు తలెత్తకుండా సజావుగా విధులు నిర్వహించాలని అన్నారు. ఎన్నికల అధికారులు ఎన్నికల మార్గదర్శకాలను సంపూర్ణంగా అధ్యయనం చేయాలి అని అన్నారు. ఎన్నికల రిపోర్టులు సకాలంలో సమర్పించేలా పనితీరు పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓకే సత్యపాల్ రెడ్డి, డిపిఓ వెంకయ్య, ఎక్సైజ్ అధికారులు లింగాచారి, సుధీర్ కుమార్, ఏఈ ఆర్ ఓ లు విజయ భాస్కర్, సలీం, రాజ్ కుమార్, రవీందర్, సంధ్యారాణి, శివ కుమార్, రమాదేవి, వీరాస్వామి, రాము, ఎలక్షన్ సూపర్ ఇండెంట్ సమ్మయ్య, డీటీలు విజయ్ కుమార్ అనిస్ ఫాతిమా, ఈడిఎం దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట్ట సీఐ, ఎస్సైలని సస్పెండ్ చేస్తూ వరంగల్ సీపీ ఉత్తర్వులు జారీ




హన్మకొండ, అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): భూ సమస్య విషయంలో బాధితులపై అక్రమ కేసులు నమోదు చేసి, భూకబ్జాదారులకు భూమిని స్వాధీనం పర్చేందుకు యత్నించిన జనగామ జిల్లా నర్మెట సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నాగబాబు, నర్మెట్ట పోలీస్ స్టేషన్ ఎస్సై అనిల్‌ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. భూతగాదా విషయంలో గత మూడేళ్లుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్‌లో ఉన్నదన్న సాకును చూపిస్తూ భూ కబ్జాదారులకు బాధితుల భూమిని ఇప్పించేందుకు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్సై కబ్జాదారులకు సహాయసహకారాలు అందజేయడంతో పాటు బాధితులపై అక్రమంగా కేసులు నమోదు చేయడంతో బాధితులు పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీస్ కమిషనర్ ఏవీ రంగనాథ్.. పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులతో క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించారు. స్థానిక ప్రజల వాంగ్మూలం తీసుకున్నారు. ఈ విచారణలో బాధితులను ఇబ్బందులకు గురిచేయడంతో పాటు బాధిత వ్యతిరేకులకు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు భూకబ్జాదారులకు సహకరించినట్లుగా నిజ నిర్ధారణ కావడంతో ఈ ఇద్దరు పోలీస్ అధికారులను సస్పెండ్ చేస్తూ సీపీ ఉత్తర్వులు జారీ చేశారు.

# పలువురిని పరామర్శించిన డిసిసిబి

## డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



పాలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): పాలేరు నియోజకవర్గంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పర్యటించారు. పర్యటనలో భాగంగా ఇటీవల పాము కాటు గుర్రై ఇన్ఫెక్షన్ తో బాధపడుతున్న కూసుమంచి గ్రామానికి చెందిన చెన్ను వెంకటరమణను యాదవ్, గుండె నొప్పితో బాధపడుతూ ఇటీవల స్టంట్ వేయించుకున్న నేలకొండపల్లి గ్రామానికి చెందిన లొడంగి పర్వతాలు యాదవ్ ను, ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏదులాపురం గ్రామ గొర్రెల సంఘం అధ్యక్షులు వేల్పుల లింగయ్య యాదవ్ సతీమణి సునీత కుటుంబాన్ని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పరామర్శించి యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి వ్యక్తిగతంగా, రాజకీయంగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా అక్కడికి చేరుకున్న యాదవ సంఘం నాయకులతో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం కురుమ యాదవులకు చేసింది తక్కువ చెప్పుకుంది ఎక్కువ తప్ప ఏమీ జరగలేదని సంవత్సరం క్రితం డీడీలు తీసి గొర్రెల పంపిణీ కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. కానీ ప్రభుత్వం కావాలని దురుద్దేశంతో ఎన్నికల స్టంట్ కొరకు కాలయాపన చేస్తున్నదని, ఈ విషయాన్ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా తెలియజేస్తానని అన్నారు. వచ్చేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే నని, గతంలో గొర్రెల సంఘాలను ఏర్పాటు చేసింది, గొర్రెల సంఘాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వంమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హఫీజుద్దీన్, కణతాల నాగయ్య,పల్లెబోయిన శ్రీనివాస్, భారీ సురేష్ యాదవ్, బారి కృష్ణ యాదవ్, చెన్ను యాదగిరి, చెన్ను రవి, మెండే వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి అండగా ఉంటాం

**– కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం**

**– అందజేసిన జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్**



భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, నీర్నెముల గ్రామానికి చెందినసుర్వీ సతీష్ గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు పరిటాల రవి కుమార్ గౌడ్ శనివారం వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆ కుటుంబాన్ని పరామర్శించి నా వంతుగా రూ. 5000/– రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సుర్వి హరిబాబు, కునూరి సుధాకర్, గంగాపురం వెంకటయ్య, బాలగోని మల్లయ్య, లగ్గోని యాదయ్య, వీరమల్ల ముత్తయ్య, వెంకటయ్య, ఎర్ర సత్తయ్య ,కూనూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# కాగితాలతో కనిపించే అభివృద్ధి

- కంటికి కనబడని అభివృద్ధి
- సీపీఎం
- స్మశాన వాటిక అభివృద్ధి కి నిధులు కేటాయించామని గొప్పలే
- కానురాని అభివృద్ధి
- పెద్ద బండ స్మశాన వాటిక సిపిఎం పరిశీలన





నల్లగొండ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): పట్టణంలోని సుమారు పది వార్డులకు ఉపయోగంగా ఉన్న పెద్ద బండ స్మశాన వాటిక అభివృద్ధికి మూడు కోట్లు కేటాయించి పనులు పురోగతిలో ఉన్నాయని గొప్పలు చెప్పడం తప్ప ఎలాంటి పనులు జరగడం లేదని సిపిఎం పట్టణ కార్యదర్శి మాజీ కౌన్సిలర్ ఎండి సలీం ఆరోపించారు. శనివారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పెద్ద బండ స్మశాన వాటిక ను పరిశీలించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ పెద్ద బండ స్మశాన వాటిక అభివృద్ధి కోసం మూడు కోట్లతో పనులు నడుస్తున్నాయని గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. ఎక్కడ ఏ పని జరగడం లేదని కంపచెట్లు మురికిగుంటలు దర్శనమిస్తున్నాయని అన్నారు. గతంలో నేను కౌన్సిలర్ గా ఉన్న సందర్భంలో 22 లక్షలు మున్సిపాలిటీ ద్వారా మంజూరు చేయించిన వర్క్ ఆర్డర్ రాకుండా అపి ఎన్నికల కోడ్ రావడంతో ఆగిపోయిందని అన్నారు. నల్గొండ పట్టణంలో ప్రధాన రహదారులు అప్పులు తెచ్చి అభివృద్ధి చేశారు తప్ప పట్టణంలో వార్డుల అభివృద్ధి విస్మరించడం అన్యాయమని అన్నారు. పట్టణంలో అనేకచోట్ల హిందూ ముస్లిం క్రిస్టియన్ లా స్మశాన వాటికలు అభివృద్ధికి నోచుకోక అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, తుమ్మల పద్మ, పెద్ద బండ శాఖ కార్యదర్శి పాక లింగయ్య, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, సలివొజు సైదాచారి, పెద్ద బండ శాఖ సభ్యులు మన్నె శంకర్, కోట సైదులు, తెలకలపల్లి శ్రీను, కృష్ణయ్య, పాక మల్లయ్య, రాధాకృష్ణ, పెరిక పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మల్లగూడెం మహేంద్ర యువసేన గ్రామ కమిటీ ఎన్నిక



రాజాపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): మండలంలోని మల్లగూడెం గ్రామంలో శనివారం మహేంద్రా యువసేన గ్రామ కమిటీ నీ మహేంద్ర యువసేన మండల అధ్యక్షులు బిల్లకులూరు రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు మహేంద్ర యువసేన గ్రామ నూతన అధ్యక్షులుగా నీలా జాంగిర్, ఉపాధ్యక్షులుగా గొడుగు రాజు, సెక్రెటరీ జనరల్ గా కదుర్ల ఉపేందర్, జనరల్ సెక్రెటరీగా కళ్యాణపు రాజు, సాయి కార్యదర్శిగా గొడుగు కమలాకర్ కోశాధికారి మోర భానుచందర్ గా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రెడ్డబోయిన అవినై, నీల కుమార్, గొడుగు ఉపేందర్ గా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొడుగురాజు, యువజన విభాగం నియోజకవర్గం సెక్రెటరీ జనరల్ రెడ్డబోయిన రాజు, నాగరాజు, మాలోత్ శ్రీకాంత్, మహేంద్ర యువసేన పట్టణ అధ్యక్షులు సిరిపంగ మహేష్, టిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్ రికవరీ

- బాధితులకు అప్పగించిన వాంకిడి ఎస్ఐ సాగర్




వాంకిడి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా వాంకిడి పోలీసులు స్వాధీనం చేసుకొని బాధితుడికి అప్పగించారు. శుక్రవారం చిత్తూర్ జిల్లా, మల్లేల గ్రామానికి చెందిన మరెడ్డి హరినాథ్ మొబైల్ ఫోన్ వారం రోజుల క్రితం వాంకిడి ఆర్టీఓ చెక్ పోస్ట్ సమీపంలో పోగొట్టుకున్నాడు. వాంకిడి పోలీసులకు ఫిర్యాదు చేయగా ఫిర్యాదు స్వీకరించిన వాంకిడి పోలీసులు విచారణ చేపట్టి పోగొట్టుకున్న సెల్ ఫోన్ ను స్వాధీనం చేసుకొని తిరిగి హరినాథ్ కు అప్పగించారు. ఈ సందర్భంగా ఎస్సై సాగర్ మాట్లాడుతూ ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే మరియు గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన సిఈఐఆర్) (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, తద్వారా కోల్పోయిన ఫోన్ ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. బాధితుడు ఎస్సై సాగర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# విస్తృత పర్యటన చేపట్టిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర శ్యాం నాయక్





ఆసిఫాబాద్, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి మండలంలోని చౌపన్ గూడా, సడక్ గూడా, ఖానాపూర్, చిన్న పుల్లార, పెద్ద పుల్లార, పాటగూడ, లీమ్గూడా లలో శనివారం రోజు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు అజ్మీర శ్యాం నాయక్, విస్తృత పర్యటనలు నిర్వహించారు. ఆయా గ్రామాలలో గడపగడపకు కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు పథకాలను వివరించారు. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే, ప్రజలకు చేకూరే ప్రయోజనాల గురించి వివరించారు. గత ప్రభుత్వం ఏ విధంగా ప్రజలను దగా చేసిందో తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వాంకిడి మండల పార్టీ నాయకులు గురునూలే నారాయణ అనిల్ శంకర్ ఆసిఫాబాద్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య శాఖ మంత్రికి వినతిపత్రం అందజేత

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): జిఓ నెంబర్ 544లో గత 6సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న 300 ఓసిఎస్ కాంట్రాక్టు ఫార్మసిస్ట్ ఉద్యోగులను తొలగించకుండా ఇతర మిగులు ఖాళీలలో భర్తీ చేసి న్యాయం చేయాలని శనివారం మంచిర్యాల జిల్లాలోని పద్తనపల్లి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు భూమి కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య %ఌ% కుటుంబ సంక్షేమ శాఖామంత్రి తన్నీరు హరీష్ రావు కు, ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావుకు కాంట్రాక్టు ఫార్మసిస్ట్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్బంగా కాంట్రాక్టు ఫార్మసిస్ట్ లు మాట్లాడుతూ 04/2018 నోటిఫికేషన్ ద్వారా ఫార్మసిస్ట్ ల భర్తీ వల్ల ఆయా స్థానాల్లో ఉద్యోగం కోల్పోతున్న ఫార్మసిస్ట్ లను తొలగించకుండా మిగులు ఖాళీలలో భర్తీ చేసి ఫార్మసిస్ట్ లను ఆదుకోవాలన్నారు. జిఓ నెంబర్ 544లో గత 6సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న 300 ఓ సి ఎస్ కాంట్రాక్టు ఫార్మసిస్ట్ ఉద్యోగులను తొలగించకుండా ఎన్ హెచ్ ఎం స్కీం ద్వారా కొత్త మండలాలలో ఏర్పాటు అవుతున్న పి హెచ్ సి లలో భర్తీ చేయాలనీ కోరారు. ఇటీవల మా జీతాలు రూ.27,300 నుండి రూ.22,750 కి తగ్గిందని మూడు నుండి నాలుగు నెలలకు ఒకసారి వచ్చే ఈ జీతం తగ్గిస్తే మా కుటుంబాలను ఎలా పోషించుకునేదనిఆవేదన వ్యక్త పరిచారు. కరోనా లాంటి మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో కోవిడ్ బారిన పడిన కూడా మా ప్రాణాలకు తెగించి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఎప్పటికైనా మమ్మల్ని రెగ్యులర్ చేస్తారనే ఆశతో విధులు నిర్వహించినాము కాని ఇప్పుడు మా ఉద్యోగాలనే తొలగిస్తారని సమాచారం మేరకు మాలో ఆందోళన, మానసిక క్షోభకు గురవుతున్నామన్నారు. ప్రభుత్వం మా ఉద్యోగాలను తోలగించకుండా, ఉద్యోగ భద్రత కల్పించి మా కుటుంబాలు రోడ్డున పడకుండా కాపాడాలన్నారు. అనంతరం సానుకూలంగా స్పందించిన మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు పద్ధతిన విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఏ ఒక్కరికి అన్యాయం జరకుండా చూస్తామన్నారు. సంబంధిత అధికారులతో చర్చించి కాంట్రాక్టు ఫార్మసిస్ట్ లకు న్యాయం జరిగేలా త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు ఫార్మసిస్ట్ లల్తో పాటు ఔట్ సోర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి




నకిరేకల్ ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కారం చేయకపోతే నకిరేకల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ మేడి ప్రియదర్శిని అన్నారు. శనివారం చిట్యాల మండల కేంద్రం అంబేద్కర్ విగ్రహం దగ్గర మధ్యాహ్న భోజన కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాప్ అవుట్స్‌ను నివారించడం తోపాటు విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న సర్కారు కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. గతంలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, సకాలంలో బిల్లులు, వేతనాలు ఇవ్వాలని సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడంతో సిగ్గు చేటు అన్నారు. జిల్లాలో కార్మికులు సమ్మెలోకి వెళ్లడంతో మధ్యాహ్న భోజన నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది అని అన్నారు. దీంతో ప్రైవేటు వ్యక్తులు వంట కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అప్పులు చేసి మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్నారాని, గతంలో ఇచ్చిన హామీలు, జీవోలను ప్రభుత్వం పట్టించుకోకపోవడంతోనే కార్మికులు సమ్మెబాట పట్టారాని అన్నారు. పెరిగిన నిత్యావసర సరకుల ధరలకు అనుగుణంగా ప్రభుత్వం బిల్లులు చెల్లించడం లేదని, దీంతో అప్పుల పాలవుతున్నామని కార్మికులు పేర్కొంటున్నారు అని అన్నారు. కనీస వేతనం రూ.26000/- రూపాయల వేతనం ఇవ్వాలని, వంట గ్యాస్, నిత్యావసర సరుకులన్ని ప్రభుత్వమే సరఫరా చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాపవుట్‌లను తగ్గించే దిశగా మొదలైన మధ్యాహ్న భోజన పథకం సత్ఫలితాలిస్తున్నా కార్మికుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం, అల్పాహారం పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించడం వారు అసహనం వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికుల న్యాయమైన 12 డిమాండ్లను తీర్చకపోతే డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ ఆధ్వర్యంలో ప్రతి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, మండల అధ్యక్షులు గ్యార శేఖర్, మండల కోశాధికారి మునుగోటి సత్తయ్య, జోగు శేఖర్, జోగు యోగి, మధ్యాహ్న భోజన కార్మికులు, బీఎస్పీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇచ్చిన మాట ఎటుపాయే

- గతంలో రెండు సార్లు విలేకరులతో సమావేశం
- నాన్ అక్రిడేషన్ జర్నలిస్టులకు కూడా ప్లాట్లు ఇస్తాం
- తెలంగాణ ఉద్యమ కారుడు, కాంగ్రెస్ నేత లక్కాకుల సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం



వనపర్తి టౌన్, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): ఇండ్ల స్థలాల పంపిణిలో సీనియర్ పాత్రికేయులకు తీవ్ర అన్యాయం జరిగిందని తెలంగాణ ఉద్యమ కారుడు,కాంగ్రెస్ నేత లక్కాకుల సతీష్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర పత్రికలల్లో పని చేస్తూ ఉద్యమానికి సహకరించిన సీనియర్ పాత్రికేయులకు ఇండ్ల స్థలాల పంపిణిలో తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు. వనపర్తి లో వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ జర్నలిస్ట్ లకు ఇండ్ల స్థలాల కేటాయింపులో తీవ్ర అన్యాయం జరిగిందని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే పాత్రికేయులపై కక్ష సాధింపు చర్యలు తగదన్నారు. త్వరలో వనపర్తి నియోజకవర్గ నేత మేఘా రెడ్డితో పాత్రికేయుల ఇండ్ల స్థలాలపై చర్చించి, వెంటనే ఇండ్ల పట్టాల పంపిణీకి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రెండు రోజుల క్రితం పాత్రికేయులకు ఇండ్ల స్థలాల పట్టాలను మంత్రి నిరంజన్ రెడ్డి తన క్యాంపు కార్యాలయంలో అందించినప్పటికి ఏ పత్రికలో కూడా ప్రచురణకు నోచుకోకపోవడం లేదు అని అన్నారు.

# నేడు హైదరాబాదులో జరిగే ముదిరాజ్ బహిరంగ సభ



- జయప్రదం చేయాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ పిలుపు

ఆలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): చట్ట సభల్లో ముదిరాజ్ కులస్తులకు రాజకీయ అధికారం కోసం, నేడు హైదరాబాదులో జరిగే ముదిరాజ్ బహిరంగ సభను జయప్రదం చేయాలని తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లె సత్యనారాయణ ముదిరాజు పిలుపునిచ్చారు. శనివారం ఆలేరు నియోజకవర్గం కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ చట్టసభల్లో దామాషా ప్రకారం ముదిరాజులకు సీట్లు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మనఓటు,మన హక్కు మనకే అనే నినాదంతో రాజ్యాధి కారం లోకి రావాలని ముదిరాజులకు ఆయన పిలుపునిచ్చారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో, ప్రత్యేక తెలంగాణ ఏర్పడి పది సంవత్సరాలు అయినా బీసీ కులాలకు, ముదిరాజులకు చట్టసభలో సముచిత స్థానం లేకపోవడం శోచనీయమని అన్నారు. ముదిరాజు లంతా ఐక్య మత్తమై చట్ట సభల్లో సీట్ల కోసం ఉద్యమం చేయాలని ఆయన కోరారు. ముదిరాజులు చట్టసభలో కాలు పెట్టినప్పుడే, ముదిరాజ్ కులస్తులు ఆర్థికంగా సామాజికంగా బలోపేతం కావాలని అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలకు వారంటీ,గ్యారెంటీ ఏమీ లేదు

- వాంకిడి జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్



వాంకిడి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): మండల కేంద్రంలోని జెడ్పిటిసి డాక్టర్ అజయ్ కుమార్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాల పేరుతో ప్రజలను దగా చేస్తుందని, ఆ పథకాలకు వారంటీ గ్యారెంటీ ఏమీ లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని, కెసిఆర్ సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తుందని, కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే, ఆరో పథకాలే కాదు, ఐదు సంవత్సరాలలో ఆరుగురు ముఖ్యమంత్రి ఉంటారని ఆయన ఎద్దేవా చేసారు. 60 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్, ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి, ఓర్వలేక , కడుపు మంటతో, దుష్ట ప్రచారం చేస్తుందని ఆయన కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు.


# ఎల్ఈడి బల్బుల పంపిణీ కౌంటర్ ప్రారంభం



పాలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): కూసుమంచి మండల కేంద్రంలోని ఏడిఈ కార్యాలయం ఈఆర్ఓ కౌంటర్ దగ్గర ప్రభుత్వ సబ్సిడీ పైన ఇచ్చే ఎల్ఈడి బల్బుల డిస్ట్రిబ్యూషన్ కౌంటర్‌ను ఏడిఈ కోక్యానాయక్ శనివారం ప్రారంభించారు. ఈ కౌంటర్ ఉదయం 9:30 నుండి సాయంత్రం 4:30 వరకు ప్రజలకు అందుబాటులో ఉంటుందని ఏడిఈ కోక్యానాయక్ తెలిపారు. బల్బులు కావలసిన వారు గత 3 నెలలలో ఏదైనా ఒక కరెంటు బిల్లును చూయించి రూ.12 వాట్స్- 4, రూ.7 వాట్స్-1 బల్బులను కేవలం రూ.125లకే, మూడు సంవత్సరాల వారంటీతో పొందగలరు. 60 వాట్స్,100 వాట్స్ ఎర్ర (ఐసిఎల్) బల్బులు ఉన్న వారు కౌంటర్‌లో ఇచ్చి ఒక్కొక్క బల్బునకు రూ.10 తిరిగి పొందవచ్చునని ఏడిఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏఈ గ్రేస్ సృజన్ విద్యుత్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏసీబీ వలలో ప్రభుత్వ అధికారి

- రూ.80 వెలు లంచం తీసుకుంటూ... పట్టుబడ్డ పంచాయతీ రాజ్ ఏఈ రమేష్





ఏఈ రమేష్ ఫైల్ ఫోటో




ఆలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): ఆలేరు మండలం, శారాజిపేట గ్రామంలో సిసి రోడ్డు కాంట్రాక్టర్ శ్రీశైలం నుండి రు.80000/- రూపాయల లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. శారాజిపేట గ్రామంలో 16 లక్షల రూపాయలతో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు చేస్తున్న కాంట్రాక్టర్ను 5%వాటా కింద లంచం డిమాండ్ చేసి గత రెండు నెలలుగా ఎంబి రికార్డు చేయకుండా తిప్పుతుండగా విసుగు చెందిన కాంట్రాక్టర్ ఈ నెల 5వ తేదీన ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేసారు. ఫిర్యాదును అందుకున్న ఏసీబీ అధికారులు ఐదో తేదీ నుండి నుండి కాంట్రాక్టర్ రమేష్ పై నిగా పెట్టి ఈరోజు కాంట్రాక్టర్ నుండి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని ఏసీబీ డిసిపి ఎం.వి.శ్రీనివాస్ తెలిపారు, ఆఫీస్ తో పాటుగా తన నివాసం తార్నాకలో కూడా ఏక కాలం లో సోదాలు నిర్వహించమన్నారు. ప్రస్తుతం ఏసీబీ కస్టడీ లోనే ఏఈ రమేష్ ఉన్నాడని చెప్పారు. ఈ దాడుల్లో డిసిపి తో పాటు ఇద్దరు ఏసీబీ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.

# అమ్మ పట్టు చీర...



నాన్న తట్టి నిద్ర లేపేవరకు తెల్వదునాకు అది కలమాత్రమేనని ....నిజం కాదని తెల్లవార్లూ కలవరిస్తూనే ఉన్నానని. మరు సటి రోజునిజమైంది నాకల అమ్మ కాను కగాకొత్త బూట్లు నాపుట్టిన రోజున ఇం టి నిండా నా కేరింతలు కల నిజమైనం దుకు చెప్పలేని ఆనందాల వెలుగులు అమ్మకన్నుల్లో నా సంతోషం చూస్తూ.... ముద్దాడి దీవించింది దగ్గరకు తీసుకుని పవిట చెంగుతో కన్నులు అద్దుకుంటూ చూస్తుంది నన్ను యువరాజులా నేను గుర్తించలేనిదిఒక్కటే!అమ్మకు నాన్నిచ్చిన తొలికా నుక ఇరువైసంవత్సలు భద్రంగా దాచిన అమ్మ పట్టుచీరకు కాళ్లొచ్చా యని.... నాకోసం అమ్మ జ్ఞాపకాల్లోకి జారుకుందని తిరిగి ఎప్పటికీ చూడలేనని తెల్వదు నాకు... నా కోరిక తీర్చిన అమ్మ పట్టు చీర ఇంటి గడప దాటి మార్వాడి అంగడి చేరిందని అమ్మలో కనిపించలేదు ఏ బాధ నా సంతోషంలోనే వెతుక్కుంది తన సంతోషాన్ని.

రాము కోలా దెందుకూరు,ఖమ్మం

# నేడు పిఏసిఎస్ ఎంటీఎస్ గోడౌన్ ప్రారంభం

**– పిఏసిఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్**



ఆలేరు,అక్టోబర్ 07 (తీన్మార్ న్యూస్): మండలంలోని శారాజిపేట గ్రామంలో పిఏసిఎస్ ద్వారా నిర్మించిన 500 ఎంటిఎస్ గోడౌన్ ప్రారంభము మరియు ఆలేరు పి ఎస్ ఎస్ సంఘ ఆవరణలో ఫార్మర్ అగ్రి మార్ట్ కు ప్రభుత్వ విప్ వ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి శంఖుస్థాపన కు ముఖ్య అతిథులుగా హాజరవు తున్నందున పలకవర్గ సభ్యులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, అధిక సంఖ్యలో హాజరై జవంతం చేయాలని పిఏసిఎస్ చైర్మన్ మొగులగాని మల్లేష్ గౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

# కానిస్టేబుల్ గా ఎంపికైన వారికి సన్మానం



రాజపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): ఇటీవల విడుదలైన పోలీస్ రిక్రూట్మెంట్ ఫలితాల్లో రాజపేట మండలం దూది వెంకటాపురం గ్రామానికి చెందిన మంగ శిరీష, చామకూర మధు కానిస్టేబుళ్లుగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి శనివారం పోలీస్ ఈవెంట్స్ పరీక్షలకు సన్నద్ధం చేసి, అందులో మెళకువలు నేర్పిన శిక్షకుడు బూడిద దినేష్ వారికి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రాజు, ప్రశాంత్, పవన్, ప్రశాంత్, మల్లేష్, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతానికి గురైన ఆత్రం గుండయ్య



**– పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు అజ్మీర్ శ్యామ్ నాయక్**

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): ఆసిఫాబాద్ నియోజకవర్గంలోని వాంకిడి మండలంలోని సడక్ గూడ కు చెందిన ఆత్రం గుండయ్య, గ్రామపంచాయతీ విద్యుత్ లైట్లు అమర్చుతుండగా, విద్యుత్ ఘాతానికి గురై రెండు చేతులు కోల్పోయి కదలలేని స్థితిలో ఉన్న గుండయ్య ను, ఆసిఫాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శ్యామ్ నాయక్,శనివారం ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట వాంకిడి మండల నాయకులు గురునులే నారాయణ, అనిల్, శంకర్, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు సరే.. సాధారణ సేవలేవి

మంచిర్యాల: అంధత్వ నివారణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చింది. ఆయా జిల్లాల్లో విజయవం తానికి కృషి చేయాలంటూ పాలనాధికారి, వైద్యారోగ్యశాఖ అధికారులకు ఆదేశాలిచ్చింది. ఈ సూచనలకు అనుగుణంగానే వైద్యాధికారులు కంటి వెలుగుకు ఎలాంటి ఆటంకాలు ఎదురుకాకుండా నెలల ముందు నుంచే దీనిపైనే దృష్టిపెట్టారు. దీంతో సాధారణ సేవలకు బాధితులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఏచిన్న ఆరోగ్యసమస్యకైనా పెద్దాసుపత్రి బాట పట్టాల్సిన దుస్థితి నెలకొంది. ఉమ్మడి జిల్లాలోని పీహెచ్సీ, యూపీహెచ్సీల వైద్యాధికారులకు శిబిరాల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడంతో ఆయా వైద్యులు కంటి వెలుగుకే పరిమితమవుతున్నారు. కేంద్రాలకు వచ్చే బాధితులకు స్టాఫ్‌నర్సు, ఏఎన్ఎంలే దిక్కవుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆరోగ్య కేంద్రాల్లో పూర్తిస్థాయి వైద్యులు అందుబాటులో లేరు.

# జీవవైవిధ్యం ప్రకృతి ఇచ్చిన వరమని, మానవుని మనుగడకు ఆధారం

**– అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి**









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): గ్రామపంచాయతీల సర్పంచులకు జీవ వైవిధ్య చట్టం 2002 ప్రకారం జీవ వైవిధ్య యాజమాన్య కమిటీల పాత్ర, కార్యాచరణ విధానాలు, అడవులు, పర్యావరణ పరిరక్షణ,గిరిజన సంక్షేమం, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, ఉద్యానవనాలు, పశుసంవర్ధకం, వైద్యం తదితర సంబంధిత ప్రభుత్వ శాఖలతో జీవ వైవిధ్య కమిటీల పాత్ర అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామపంచాయతీ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవవైవిధ్యం ప్రకృతి ఇచ్చిన వరమని, అది మానవుని మనుగడకు ఆధారమన్నారు. జీవవైవిధ్యం అంటే పర్యావరణంతో సహా ప్రకృతిలోని జీవరాసులన్నీ కలసి ఉన్న విధానమే జీవవైవిధ్యమని, దానిని కాపాడుకోవడం మన తక్షణ కర్తవ్యమని, ప్రకృతి మనకు అన్నింటిని సమకూరుస్తుందని, మనం ప్రకృతిని కాపాడితే అది మనల్ని కాపాడుతుందని అన్నారు. అడవుల వలన మనకు ఎంత ఉపయోగమున్నదో మన అందరికి తెలిసిన విషయమేనని,ముఖ్యంగా వాతావరణంలోని కార్బన్ డై ఆక్సైడ్ గ్రహించి ప్రాణ వాయువైన ఆక్సీజన్ విడుదల చేస్తాయని, వాతావరణాన్ని వేడి నుండి కాపాడి వర్షాలను కురిపిస్తాయని, వరదలను నిరోధించి మానవునికి కావలసిన ఎన్నో అవసరాలను తీరుస్తాయని, మన దేశంలోని అడవులు ఎంతో జీవవైవిధ్యానికి పెట్టింది పేరని, జీవవైవిధ్యాన్ని అంతరించకుండా పరిరక్షించవలసిన బాధ్యత మన అందరిపై ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో జీవ వైవిధ్య సంస్థ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ శిల్పి శర్మ, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సి. హెచ్. కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి సునంద, డివిజనల్ పంచాయతీ అధికారులు, మండల పంచాయతీ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు భూమిలో వైకుంఠధామం!




సంగారెడ్డి :మృతదేహాలను పూడ్చుతున్నారు. ఇది ప్రభుత్వ భూమిగానే భావించిన అధికారులూ కనీస సమాచారం తీసుకోకుండానే అక్కడే వైకుంఠధామం నిర్మించారు. సర్వే చేయించుకున్న రైతు అది తన భూమేనన్న విషయాన్ని ఆధారాలతో సహా వెలుగులోకి తెచ్చారు. అంతేకాదు.. ఇక్కడ శవాలను పూడ్చరాదంటూ సూచిక ఏర్పాటు చేయించారు. ఇటీవల మరణించిన ఓ వ్యక్తిని పూడ్చేందుకు మృతదేహాన్ని అక్కడకు తీసుకెళ్లగా.. పట్టాదారు అభ్యంతరం తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోను అని స్పష్టం చేయడంతో చేసేదేమీ లేక వారు వెనుదిరిగి వెళ్లిపోయారు. కనీస విచారణ చేయకుండా, వాస్తవాలను పరిశీలించకుండా పట్టాభూమిలో నిర్మించిన వైకుంఠధామం నిరుపయోగంగా ఉంచాల్సిన పరిస్థితి. రాయికోడ్ మండల కేంద్రంలో వెలుగు చూసిన ఈ విషయమై ఆరా తీయగా పలు అంశాలు వెలుగులోకి వచ్చాయి. 'గ్రామంలోని సర్వే సంఖ్య 158లో మా అన్నదమ్ములిద్దరికీ కలిపి 9.15 ఎకరాల భూమి ఉంది. ఇందులోనే కొంత విస్తీర్ణంలో చాలా రోజులుగా గ్రామస్థులు మృతదేహాలను పూడ్చుతున్నారు. ఇక్కడే వైకుంఠధామం కట్టాలని అప్పట్లో అధికారులు నిర్ణయించారు. భూమిహద్దుల విషయంలో మాకు అనుమానాలున్నాయని చెప్పాం. సర్వే చేసిన తర్వాతే నిర్మించాలని కోరాం. అయినా పట్టించుకోలేదు. నిర్మాణం పూర్తి చేశారు. ఆ తర్వాత సర్వే చేశారు. వైకుంఠధామం మా పట్టా భూమిలోనే ఉందనే విషయం స్పష్టమైంది. అధికారులూ సర్వే ప్రతుల్లోనూ అదే విషయాన్ని పేర్కొన్నారు. అందుకే ఎవరూ ఇచ్చట శవాలు పూడ్చిపెట్టొద్దంటూ సూచిక ఏర్పాటు చేశామని' పట్టాదారుడు మంగా అ శోక్‌పటేల్ వివరించారు. గతంలో సర్వే చేయగా అశోక్ పటేల్ చెప్పింది వాస్తవమేనని తేలింది. గ్రామస్థులు ఏళ్లుగా ఇక్కడే మృతదేహాలను పూడ్చిపెడుతున్నారు. అప్పట్లో సర్వే చేయలేదు. ఇటీవల పట్టాదారు సూచిక ఏర్పాటు చేసిన విషయం తెలిసి ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లాం. వారి ఆదేశాల మేరకు తగిన నిర్ణయం తీసుకుంటాం.

# తీర్మానం లేని పనులు.. రద్దయిన నిధులు

మద్దూరు :వాటిని హడావిడిగా పలు కారణాలతో సభలో తీర్మానం లేకుండానే చేపట్టడంతో అనంతరం కొన్నిచోట్ల రద్దయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం 2021–22 సంబంధించి మద్దూరు మండల పరిషత్తుకు రాష్ట్ర ప్రణాళిక సంస్థ (ఎస్ఎఫ్సీ) ద్వారా రూ.22.64 కోట్ల ప్రత్యేక నిధులు మంజూరయ్యాయి. నిధుల వినియోగం ఆలస్యం అవుతోంది. వాటిని ఎంపీటీసీ సభ్యుల తీర్మానాలు లేకుండానే గ్రామాల్లో పనులకు కేటాయించారు. నర్సాయపల్లిలో ముదిరాజ్ కమ్యూనిటీ భవనానికి రూ.10 లక్షలు, మర్మాములలో మురుగు కాలువకు రూ.2.19 లక్షలు, బెక్కల్‌లో సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు, వల్లంపట్ల ఎస్సీ కాలనీ రోడ్డుకు రూ.4 లక్షలు, కొండాపూర్ మల్లన్నగుట్ట వద్ద ఎస్టీ కాలనీలో నీటి సౌకర్యానికి రూ.1.45 లక్షలు కేటా యించారు. గుత్తేదారులు ఆయా గ్రామాల్లో పనులు ప్రారంభించారు. కొన్ని గ్రామాల్లో పూర్తయ్యాయి. నిధుల కేటాయింపుపై ఎంపీటీసీలకు సమాచారం లేదు. గతేడాది నవంబరులో జరిగిన మండల సభలో కేటాయింపుపై తీర్మానం చేసినట్టు ప్రొసీడింగ్స్ సృష్టించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై పలువురు ఎంపీటీసీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై పది రోజుల క్రితం ఎంపీపీ, వైస్ ఎంపీపీ భర్త మధ్య కార్యాలయంలో వాగ్వాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది. తీర్మానం లేకుండా నిధులు కేటాయించడంపైట్క సభ్యులు అసంతృప్తిగా ఉండటంతో ఆయా గ్రామాల్లోని అభివృద్ధి పనులకు కేటాయించిన నిధులను అధికారులు రద్దు చేశారు. పూర్తయిన వాటికి వేరే పథకం ద్వారా నిధులు సమకూర్చనున్నట్లు అధికారులు తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాస్‌తో మాట్లాడగా ఇంతకు ముందు ఆయా పనులకు కేటాయించిన నిధులను రద్దు చేశామన్నారు. త్వరలో సభ్యులతో సమావేశమై వారి తీర్మానాల మేరకు కేటాయింపు ఉంటుందని వివరించారు.



# అక్కరకు రాకుండానే ఆ యుష్మ తీరుతోంది..



జూలూరుపాడు:ఉరుకులు.. పరుగుల జీవితంలో కొంత సమయమైనా ఆరో గ్యం కోసం కేటాయిం చాలనుకునే వారి సంఖ్య నానాటికీ పెరిగిపోతోంది.ఇక్కడకు వచ్చే వారి కోసం తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేశారు. కేంద్రంలో ప్రకృతి వైద్యంపై శిక్షణ, యోగా, ఫిజియోథెరపీ వంటి వైద్య చికిత్సలు అందించాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడటం లేదు. అక్కడక్కడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా, ఆశా కార్యకర్తలకు శిక్షణ, వంటింటి వైద్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్న దాఖలాలు లేవు. దీనికి తగిన వాతావరణం లేకపోవడం సమస్యగా మారింది. ముఖ్యంగా ప్రకృతితో మమేకమై ఊరట పొందటానికి జనం ఆరాట పడుతున్నారు. ఏ కేంద్రంలోనూ యోగా శిక్షణ ప్రారంభించలేదు. సిబ్బందిని నియమించకపోవడంతో తాళాలు వేసి కనిపిస్తున్నాయి. కాంట్రాక్టు పద్ధతిపై యోగా శిక్షకులను తీసుకోవాలని నిర్ణయించినాఇట్లాంటి పరిస్థితుల్లో ప్రకృతి వైద్యాన్ని అందరికీ అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆరోగ్య స్వస్థత కేంద్రాలను అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో వీటి కోసం షెడ్లు నిర్మించినా ఎలాంటి సేవలు ఇంతవరకూ అందుబాటు లోకి రాలేదు. ఆయుష్మాన్ భారత్‌లో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణలో ఆయుష్ విభాగం కింద భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో 12 ఆరోగ్య స్వస్థత కేంద్రాలు (హెల్త్ వెల్‌నెస్ సెంటర్లు) ఏర్పాటు చేశారు. ఒక్కో కేంద్రానికి జాతీయ ఆయుష్ మిషన్ ద్వారా రూ.6లక్షలు మంజూరు చేశారు. స్వస్థత కేంద్రంలో యోగా షెడ్డు నిరించి, ఇక్కడకు వచ్చే వారి కోసం తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం ఏర్పాటు చేశారు. కేంద్రంలో ప్రకృతి వైద్యంపై శిక్షణ, యోగా, ఫిజియోథెరపీ వంటి వైద్య చికిత్సలు అందించాల్సి ఉన్నా ఆ దిశగా అడుగులు పడటం లేదు. అక్కడక్కడా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నా,

ఆశా కార్యకర్తలకు శిక్షణ, వంటింటి వైద్యంపై అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడుతున్న దాఖలాలు లేవు. ఆరోగ్య స్వస్థత కేంద్రాల్లో యోగా శిక్షకుడు, సీహెచ్‌వో, ఫార్మసిస్టు, పారామెడికల్ సిబ్బంది విధులు నిర్వహించాలి. యోగా శిక్షకులను ఎక్కడా నియమించలేదు. రూ.లక్షల నిధులతో నిర్మించిన షెడ్లు నిరుపయోగంగా ఉంటున్నాయి. వాటి చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్రభుత్వం నిర్మించి ఏడాది కావస్తున్నా జిల్లాలోని ఏ కేంద్రంలోనూ యోగా శిక్షణ ప్రారంభించలేదు.

# తురకగూడెంలో బతుకమ్మ చీరల పంపిణీ



పాలేరు, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): తెలంగాణకే ప్రత్యేకమైన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా పంపిణీ చేస్తున్న బతుకమ్మ చీరలను ఈ ఏడాది కూడా పంపిణీ చేసే చీరలు గ్రామాలకు చేరుకున్నాయి. కూసుమంచి మండలం, తురకగూడెం గ్రామంలో శనివారం సర్పంచ్ కన్నెబోయిన కౌసల్య లింగయ్య, డీలర్ గణపారపు శ్రీనివాస్ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ద్వారా ఆడపడుచులకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సంపంగి ఉపేంద్రమ్మ, ఆశ కార్యకర్త కన్నెబోయిన లింగవేణి, కొమ్ము వెంకటేశ్వర్లు, బుర్ర మంగయ్య, కన్నెబోయిన లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



రాజాపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): రాజాపేట మండలం లోని రఘునాథపురం గ్రామానికి చెందిన బొంతపల్లి అరుణ అనారోగ్యంతో మరణించగా శనివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. శక్తి కేంద్రాల ఇన్చార్జ్ గుజ్జ రామచంద్రం, కటకం నగేష్, మైనార్టీ మోర్చా ఎండి రహమత్, శెట్టి అశోక్, బూరెల శ్రీనివాస్, భోగ పాండు, గొరెంకల పాండు, గొట్టిపాముల శ్రీనివాస్, బింగి వీరస్వామి, కలిసి వాళ్ళ కుటుంబాన్ని పరామర్శించారు.

# బీసీ విద్యార్థి సంఘం ఐటి సెల్ రాష్ట్ర కన్వీనర్ ఎన్నిక



చిట్యాల, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): బీసీ విద్యార్థి సంఘం ఐటీ వింగ్ టెక్నికల్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ గా చిట్యాల మండలం, గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన అన్నెబోయిన సూర్యతేజ నియమితులయ్యారు. ఈమేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ హైదరాబాద్ లోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆసంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణతో కలిసి శనివారం నియామక పత్రాన్ని అందజేశారు.

# అక్టోబర్ 9న రామన్నపేటలో విద్యుత్ గ్రీవెన్స్ డే

రామన్నపేట, అక్టోబర్ 07(తీన్మార్ న్యూస్): విద్యుత్ వినియోగదారుల సమస్యలపై రామన్నపేట పట్టణ కేంద్రంలోని విద్యుత్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఈ నెల 9న సీజీ ఆర్ఎఫ్ (కన్స్యూమర్ గ్రీవెన్స్ రెడ్రేసాల్ ఫోరం) హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు రామన్నపేట ఏడీఈ సీహెచ్.నరేష్ కుమార్ రెడ్డి శనివారం ఒకప్రకటనలో తెలిపారు. సమస్యల పరిష్కారానికి హాజరయ్యే వినియోగదారులు ఆధార్ కార్డు, కరెంటు బిల్లు రసీదు తీసుకురావాలని చెప్పారు. 9 తేదీ ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు గ్రీవెన్స్ డే నిర్వహించనున్నట్లు తెలిపారు. రామన్నపేట సబ్ డివిజన్ పరిధిలోని రామన్నపేట, వలిగొండ మండలాల విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్య మిథ్యేనా..?

మల్లాపూర్:సాంకేతిక పరిజ్ఞానం రోజురోజుకు విస్తరిస్తున్న తరుణంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన పథకం కొద్ది సంవత్సరాలుగా అటకెక్కింది. 2008 సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం కంప్యూటర్లు సరఫరా చేయగా కొన్నేళ్లు సజావుగా సాగింది. 2014 నుంచి ఇన్‌స్ట్రక్టర్లను నియమించకపోవడంతో కంప్యూటర్లు మూలన పడ్డాయి. దీంతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా సక్సెస్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన వ్యవస్థపై దృష్టి సారించకపోవడంతో జిల్లా వ్యాప్తంగా కంప్యూటర్లు నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కంప్యూటర్ జ్ఞానం అందడంలేదు. ఫలితంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో చదువుతున్న విద్యార్థులకు కంప్యూటర్ విద్య చేరువయ్యే అవకాశాలు కనిపించడం లేదు. పభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం 2008లో కంప్యూటర్ ల్యాబ్‌లను సమకూర్చారు. జగిత్యాల జిల్లాలో 68 పాఠశాలల్లో ప్రసుతం కంప్యూటర్లు మూలనపడ్డాయి. ఒక్కో పాఠశాలకు 11 కంప్యూటర్లు, ప్రింటర్లు, జనరేటర్లను మంజూరు చేశారు.

# మానేరు తీరానికి పర్యాటక తోరణం



రాజన్న సిరిసిల్ల :నాడు సిరిసిల్ల పట్టణానికి ఏకైక పెద్దవాగుగా చెప్పుకునే మానేరువాగు పెద్ద పేగు ఎండి పోయి ఎడారిగా మారింది. వర్షాధార ప్రాజెక్టుగా చెప్పుకునే నర్మాల ఎగువ మానేరు నిండి మత్తడి దూకిన నీటితోనే వాగులో నీరు కనిపించేది. తీవ్ర కరువు దుర్భిక్షంతో కొట్టుమిట్టాడిన మెట్ట నేలను గోదావరి జలాలతో అభిషేకిస్తానంటూ మంత్రి కేటీఆర్ ఆనాడు ఇచ్చిన మాటను నెరవేర్చారు. మాన్వాడ వద్ద తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన శ్రీరాజరాజేశ్వర జలాశయం (ఎస్సారార్)తో సిరిసిల్ల పట్టణంలోని బ్రిడ్జి వరకు గోదావరి జలాలు ఎదురెక్కి, బతుకమ్మ ఘాట్ వద్ద గంగమ్మను తాకాయి. వాగులో కేవలం వానకాలంలోనే కనిపించే నీళ్లు ఎస్సారార్ జలాశయంతో ఏడాది పొడవునా నిల్వ ఉంటున్నాయి. మరోవైపు కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ 11, 12 ద్వారా మల్లన్న సాగర్ నుంచి ఎగువ మానేరుకు గోదావరి జలాలను ఎత్తిపోస్తున్నారు. 32 అడుగుల ఎత్తు ఉన్న నర్మాల ప్రాజెక్టులోకి మూడేళ్లుగా గోదావరి జలాలు భారీగా చేరుతున్నాయి. మండుటెండల్లో మత్తడి దూకి ఎస్సారార్ జలాశయంవైపు పరుగులు తీస్తున్నాయి. దీంతో 50 కిలోమీటర్ల పొడవునా భూగర్భజలాలు ఉబికి రావడమే కాకుండా, రెండు వైపులా పచ్చదనం పరుచుకుంటున్నది. అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్న మంత్రి కేటీఆర్ కార్మిక క్షేత్రానికి పర్యాటక శోభను తెచ్చేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. దాదాపు 70 కోట్లతో రామప్ప గుట్టల నుంచి బ్రిడ్జి వరకు కరకట్టను నిర్మించారు. వాగు పక్కనే ఉన్న పంట చేలకు నష్టం కలుగకుండా కరకట్టను నిర్మించారు. బ్రిడ్జి నుంచి సాయిబాబా ఆలయం వరకు కుడివైపు మరో కరకట్ట నిర్మిస్తున్నారు. సుమారు మూడు కిలో మీటర్ల పొడవు, 60 ఫీట్ల వెడల్పుతో వాగు ఒడ్డున నిర్మిస్తున్న కరకట్ట కోసం తొలి విడుతగా 30 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. కరకట్టపై పార్కులు, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్, యోగా సెంటర్లను ఏర్పాటు చేయనున్నారు. బతుకమ్మ ఘాట్, అంబాభవానీ, సాయిబాబా ఆలయాలు, బ్రిడ్జి సమీపంలో పార్కుల ఏర్పాటుకు స్థలాలను పరిశీలిస్తున్నారు. ఆలయాలకు వచ్చే భక్తులు కొంత సేపు సేద తీరేలా పార్కులకు రూపకల్పన చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. వరంగల్ భద్రకాళీ చెరువు మాదిరిగా బతుకమ్మ ఘాట్ వద్ద పెద్ద పార్కును ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ఈ మేరకు ఇరిగేషన్, పర్యాటక శాఖ అధికారులు గత ఆరు నెలల కింద సిరిసిల్లను సందర్శించారు. మానేరు తీరంలో పార్కులు ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలో స్థలాలను పరిశీలించారు. సాయిబాబా గుడి నుంచి బతుకమ్మ ఘాట్ వరకు కరకట్ట పనులు శరవేగంగా సాతుండగా, అక్కడి నుంచి బ్రిడ్జి వరకు పనులు చేపట్టాల్సి ఉన్నది. పర్యాటక, ఇరిగేషన్, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయి. పండుగల వేళ మానేరు నదిలో పుణ్యస్నానాలు చేసేందుకు ప్రత్యేక పుష్కర ఘాట్లు నిర్మించనున్నారు. ధర్మపురి, కాళేశ్వరం వెళ్లాల్సిన అవసరం లేకుండా పట్టణ ప్రజలకు అందుబాటులో ఉన్న మానేరులోనే స్నానాలు, మొక్కులు తీర్చుకునేలా ఏర్పాట్లు చేయనున్నారు. నదిలోకి దిగేందుకు కరకట్ట వద్ద మెట్లు నిర్మించనున్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

### ఆదిలాబాద్ జిల్లాలో నీటి వృథాకు 'చెక్'..

# సాగునీటి గోస తీర్చిన రాష్ట్ర సర్కారు



ఆదిలాబాద్, : ఉమ్మడి రాష్ట్రంలో రైతుల పరిస్థితి అధ్వానంగా ఉండేది. జిల్లాలో రైతులు వానకాలంలో 5 లక్షల ఎకరాల్లో పత్తి, కంది, సోయాబీన్, ఇతర పంటలు పండిస్తారు. గతంలో వర్షాలపై ఆధారపడి వ్యవసాయం చేసేవారు. పంటలకు సరిపడా వర్షాలు పడితే కానీ పంట చేతికి వచ్చేది కాదు. జిల్లాలో వర్షాభావ పరిస్థితుల కారణంగా రైతులు పంటలను నష్టపోవాల్సి వచ్చేది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం జిల్లాలోని రైతులకు సాగునీరు అందించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నది. ప్రాజెక్టులు, చెరువుల నిర్మాణాలు చేపట్టింది. సాత్నాల ప్రాజెక్టు ఆధునీకరణ పనులు చేపట్టడంతో చివరి ఆయకట్టుకు నీరు అందుతున్నది. మిషన్ కాకతీయ పథకంలో భాగంగా 208 చెరువులకు మరమ్మతులు చేపట్టగా.. 45 వేల ఎకరాల ఆయకట్టు పెరిగింది. గత ప్రభుత్వాలు జిల్లాలో పుష్కలంగా నీటిని నిల్వచేసే అవకాశాలున్నా పట్టించుకోలేదు. దీంతో వానకాలంలో వర్షాలు పడినప్పుడు నీరంతా వృథాగా పోయేది. ఫలితంగా ఎండాకాలం ప్రారంభంలోనే భూగర్భజలాలు అడుగంటి సాగు, తాగునీటికి ప్రజలు ఇబ్బందులు పడేవారు. వర్షపు నీరు వృథాగా పోకుండా రైతులు, స్థానికులకు ఉపయోగపడడంతో పాటు పశువులకు తాగునీరు లభించేలా ప్రభుత్వం జిల్లాలో చెక్‌డ్యాంలను నిర్మించింది. జిల్లాలో మొదటి విడుతలో నిర్మించిన చెక్‌డ్యాంలు రైతులు, స్థానికులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. దీంతో అధికారులు మరో 60 చెక్‌డ్యాంల నిర్మాణాల కోసం ప్రతిపాదనలు పంపారు. జిల్లాలో వానకాలంలో ఏటా 1400 మిల్లీ మీటర్ల వరపాతం నమోదవుతున్నది. ఎత్తయిన ప్రాంతాలు, గుట్టలు, వాగులు, వంకల ద్వారా వర్షపునీరు వృథాగా పోతున్నది. 'పరుగెత్తే నీటికి నడక నేర్పు.. నడిచే నీటికి నిలకడ నేర్పు' నినాదంతో జిల్లాలో ప్రభుత్వం చెక్‌డ్యాంల నిర్మాణాలు చేపట్టింది. ఇందులో భాగంగా జిల్లాకు మొదటి విడుతలో 47 చెక్‌డ్యాంలు మంజూరయ్యాయి. వర్షాకాలంలో నీటిని నిల్వచేసి రైతులకు ఉపయోగపడేలా చేపట్టిన చెక్‌డ్యాం నిర్మాణాలను నీటి పారుదలశాఖ అధికారులు పూర్తి చేశారు. ఆదిలాబాద్, ఇచ్చోడ, ఉట్నూర్ సబ్ డివిజన్‌లో వీటి నిర్మాణాలు చేపట్టారు. ఆదిలాబాద్ సబ్‌డివిజన్‌లో 15 చెక్‌డ్యాంలు, ఇచ్చోడ సబ్‌డివిజన్‌లో 17, ఉట్నూర్ సబ్‌డివిజన్‌లో 15 చొప్పున నిర్మించారు. ఇందుకోసం రూ.126.48 కోట్లను ఖర్చు చేశారు. వానకాలంలో కురిసిన వర్షాలతో చెక్‌డ్యాంలు నిండు కుండల్లా మారాయి. యాసంగిలో 8,819 ఎకరాలకు వీటి ద్వారా సాగు నీరు అందనున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. చెక్‌డ్యాంల నీటిని రైతులు మోటర్ల ద్వారా తీసుకొని స్ప్రింకర్ల ద్వారా పంటలకు పెడుతున్నారు. సర్కారు అందించిన సాయంతో తాము రెండో పంటను సాగు సాగుచేసుకునే అవకాశం లభించిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చెక్‌డ్యాంలతో భూగర్భ నీటిమట్టం పెరిగి ఎండాకాలంలో స్థానికులకు తాగునీటి సమస్య ఉండదు.

# రైతుబంధు సాయమేదీ..?

## 2వేల మంది రైతులకు తప్పని ఎదురుచూపులు



నారాయణపేట:ప్రభుత్వం అన్నదాతలకు పెట్టుబడి సాయంగా అందజేస్తున్న రైతుబంధుకు ఎదురు చూపులు తప్పడం లేదు. ప్రతియేటా వానాకాలం, యాసంగిలో రైతన్నలకు పంట పెట్టుబడి కింద ఎకరాకు రూ.5వేల చొప్పున అందజేస్తూ అండగా నిలుస్తోంది. అయితే ప్రస్తుత యాసంగి కాలానికి సంబంధించి పూర్తి స్థాయిలో రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులు జమ కాలేదు. జిల్లా వ్యాప్తంగా మరో 2వేల మందికి రైతుబంధు సాయం అందాల్సి ఉంది. పెట్టుబడి సాయం ఎప్పుడు వస్తుందా అంటూ ఎదురు చూపులు చూడాల్సిన పరిస్థితి నెలకొంది. జిల్లాలో 1.61లక్షల మందికి పెట్టుబడి సాయం.. : జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించి వ్యవసాయశాఖ అధికారులు 1,63,437 మంది రైతులను అర్హులుగా గుర్తించారు. వీరందరికిగాను రూ.220.09 కోట్లు జమకావల్సి ఉండగా ఇందులో 1,61,436 మంది రైతులకు రూ.206.37 కోట్ల పంట సాయం అందింది. మరో 2001 మంది రైతులకు రైతుబంధు సాయంజమకావల్సి ఉంది. వానాకాలం పంట పెట్టుబడి సాయం వందశాతం రైతులకు అందింది. యాసంగి సీజన్‌కు సంబంధించి ఇంకా పూర్తి స్థాయిలో అందకపోవడంతో పెట్టుబడి సాయం అందని రైతన్నలు ఎదురు చూపులు చూస్తున్నారు. జిల్లాలో రైతులకు రైతుబంధు సాయం ఇంకా పూర్తి స్థాయిలో అందలేదు. ప్రభుత్వ పరంగా సాయం అందించడంలో కొంత జాప్యం జరుగుతోంది. 2 వేల మందికి సంబంధించి రూ.14కోట్లు పెట్టుసాయం అందాల్సి ఉంది. త్వరలోనే రైతులందరికీ పెట్టుబడి సాయం ఖాతాల్లో జమయ్యే అవకాశం ఉంది.

# రూ.లక్షల్లో ఆదాయం.. అవస్థలమయం



కొత్తకోట:నీడ లేక వ్యాపారులు, రైతులు ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ కూరగాయలు, సరకులు విక్రయించుకోవాల్సి వస్తోంది. జిల్లాలో అతిపెద్ద సంతలుగా పేరొందిన పెబ్బేరు, వనపర్తి, కొత్తకోట, మదనాపురం, ఆత్మకూర్‌తో పాటు మండల కేంద్రాల్లో జరిగే సంతలకు చుట్టూ పది గ్రామాల ప్రజలు కొనుగోళ్లకు వస్తుంటారు. కూరగాయలు విక్రయించే రైతులకు, చిరు వ్యాపారులకు ఎక్కడ చోటు దొరికితే అక్కడ కూర్చుని సరకులు విక్రయిస్తుంటారు. వారికి, కొనుగోలుదారులకు కనీసం తాగునీటి వసతి కూడా కల్పించలేదు. రాత్రి 8 గంటల వరకు వ్యాపారం జరిగే ఇక్కడ మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. జిల్లా వ్యాప్తంగా సంతల నిర్వహణకు ప్రభుత్వ స్థలాలు ఉన్నాయి. పెబ్బేరులో మాత్రమే ప్రభుత్వ స్థలం నిర్వహిస్తున్నారు. మిగతా చోట్ల పాలకుల నిర్లక్ష్యం కారణంగా అన్యాక్రాంతమవుతున్నాయి. మండల కేంద్రాలు, పుర పాలికల్లో వారాంతపు సంతలకు ప్రాధాన్యం పెరిగి పోతున్నప్పటికీ ప్రత్యేకంగా స్థలం కేటాయించక వ్యాపారులు, వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తకోటలో పాతికేళ్ల కిందట స్థిరాస్తి వ్యాపారుల ప్లాట్లలో నిర్వహించడం మొదలెట్టారు. నేడు ఆ స్థలం ఇళ్ల మధ్య ఇరుకుగా మారినా నిర్వహణ సంత మాత్రం అక్కడే జరుగుతోంది. మదనాపురంలో రోడ్లపై సాగిస్తున్నారు. స్థలాల కేటాయింపు జరిగితే ఉపాధిహామీ పథకంలో సంతల వద్ద సౌకర్యాలు కల్పించేందుకు అవకాశం ఉంది. ఇందులో భాగంగా పంచాయతీలు రూ.3 లక్షలు సమకూర్చితే ఉపాధి నిధులు రూ.7 లక్షలు జమచేసి మొత్తం 10 గదుల షెడ్లు నిర్మించుకోవచ్చు. రూ.5 లక్షలు సమకూర్చితే రూ.10 లక్షలు ఉపాధి హామీ నుంచి విడుదల చేసి 15 షెడ్లు నిర్మించే అవకాశం ఉంది. అధికారులు దృష్టి సారిస్తే ఇటు వ్యాపారులకు అటు వినియోగదారులకు ప్రయోజనకరంగా ఉంటుంది. పెబ్బేరు సంత ఆదాయం ఏడాదికి రూ.3 కోట్లు. ఇక్కడ కనీసం మరుగుదొడ్లు కూడా లేవు. కొత్తకోట సంత ఆదాయం రూ.10 లక్షలు వరకు ఉంటుంది. ప్రైవేటు వ్యక్తుల స్థలంలో నిర్వహిస్తుండటంతో మంచినీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్తు దీపాలు లేవు. వనపర్తి ఆదాయం రూ.10 లక్షలు ఉంటుంది. ఎక్కడా ప్రత్యేక వసతులు లేవు. అమరచింతలో రోడ్డుపైనే సంత నిర్వహిస్తున్నారు. ఆత్మకూర్ సంత ఆదాయం రూ.3. లక్షలు ఉంటుంది. ఎలాంటి వసతులు కనిపించవు. మదనాపురంలో రోడ్లపైనే వ్యాపారం జరుగుతుంది. రూ.1.50 లక్షలు ఆదాయం సమకూరుతున్నా వ్యాపారులకు ఇబ్బందులు తప్పడం లేదు.

# వంతెన నిర్మాణానికి 'కటాక్ష'మేదీ?




వరంగల్: ములుగు జిల్లాలో అనేక పర్యాటక ప్రాంతాలకు తీసుకెళ్లే రాదారి. రామప్పకు యునెస్కో గుర్తింపు దక్కడంతో దేశ విదేశాల పర్యాటకులు ఓరుగల్లు మీదుగా ఈ దారి గుండానే రావాలి. మేడారం జాతర వచ్చిందంటే లక్షలాది ప్రజలు రాకపోకలు సాగించే రాచబాటా ఇదే. పైగా ఇది 163వ జాతీయ రహదారి. దీనిపై ప్రయాణికుల సౌకర్యార్థం ఒక వంతెన నిర్మాణానికి మాత్రం పెద్దల కటాక్షం లభించడం లేదు. కటాక్షపూర్ శివారులో జాతీయ రహదారి గుండా నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు వెళ్తుంటాయి. భారీ వర్షం కురిసినప్పుడు కొద్దిరోజుల పాటు రహదారి పక్కనే ఉన్న చెరువు మత్తడి ప్రవహించగానే వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. గతేడాది వరంగల్ జిల్లా ఆరెపల్లి శివారు నుంచి గుడెప్పాడ్ వరకు, నీరుకుళ్ల క్రాస్ నుంచి ములుగు జిల్లా గట్టమ్మ దేవాలయం వరకు కేంద్ర ప్రభుత్వం రూ.314 కోట్ల నిధులతో నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నా కటాక్షపూర్ వంతెన నిర్మాణా నికి మాత్రం మోక్షం కలగడం లేదు. కటాక్షపూర్ చెరువు వంతెన ముందుగా నిర్మించిన తర్వాతే రోడ్డు విస్తరణ పనులు మొదలు పెట్టాలని ప్రయాణికులు, గ్రామస్థులు కోరుతున్నారు. వచ్చేది వానాకాలం, వర్షాలు మొదలయ్యాయంటే వరద రహదారిపై పోటెత్తుతుంది. ఇప్పటికే గుంతలమయంగా మారడంతో రహదారి పూర్తిగా దెబ్బతింది. గతేడాది ముఖ్యమంత్రి కేసీఆర్ హనుమకొండ నుంచి రోడ్డు మార్గంలో భద్రాచలం వెళ్లారు. ఈ క్రమంలో ఆత్మకూరు మండల కటాక్షపూర్ చెరువు వద్దకు రాగానే తెలంగాణ ఉద్యమం నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకోని త్వరలో పనులు పూర్తి చేయాలని అన్నారు. నిర్మాణపనులు ఆరెపల్లి నుంచి గుడెప్పాడ్ వరకు, నీరుకుళ్ల క్రాస్ నుంచి గట్టమ్మ వరకు ప్రారంభించాం. కటాక్షపూర్ వంతెన పనులకు సబంధించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. నెల రోజుల్లో పనులు ప్రారంభిస్తాం.

# రామప్ప చెరువు.. కల్పతరువు



ములుగు:కాకతీయులు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని నిర్మించిన రామప్ప సరస్సు ఉమ్మడి వరంగల్ జిల్లాకు కల్పతరువుగా మారింది. రిజర్వాయర్‌గా మారిన రామప్ప 2.912 టీఎంసీల సామర్థ్యంతో సాగు, తాగు నీటి అవసరాలను తీరుస్తోంది. గోదావరి జలాలను ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాలకు తరలించేందుకు కేంద్రంగా మారింది. ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకే కాకుండా ఎగువ భాగంలోని నర్సంపేట సమీపంలోని పాకల సరస్సుకు, నల్లబెల్లి మండలం శివారులోని రంగాయచెరువుకు, గణపురం మండలంలోని వంగపెల్లి చెరువు, గణపసముద్రం చెరువులకు నీటిని అందిస్తోంది. మిషన్ భగీరథ పథకం ద్వారా ములుగు, వెంకటాపూర్ మండలాలతో పాటు గణపురం, గోవిందరావుపేట మండలాల్లోని కొన్ని గ్రామాల ప్రజల తాగునీటి అవసరాలు తీరుస్తోంది. కన్నాయిగూడెం మండలంలోని దేవాదుల ఎత్తిపోతల పథకం నుంచి పైపులైన్ల ద్వారా రామప్పకు నీటి పంపింగ్ కొనసాగుతోంది. కాకతీయుల గొలుసుకట్టు నిర్మాణంలో ఒకటైన రామప్ప సరస్సుకు ఒకప్పుడు కేవలం వర్షాలే నీటి వనరు. కొన్ని సంవత్సరాల క్రితం సరస్సు ఎండిపోయే దశకు కూడా వచ్చింది. పెద్ద చెరువు అయినప్పటికీ ఒక్క పంటకు మాత్రమే సాగునీరందించిన రోజులు ఉండేవి. కానీ మూడేళ్ల నుంచి నీటికి కొరత లేకుండా పోయింది. ఇకపై నుంచి నిరంతరం 20 అడుగులకు తగ్గకుండా నీటిమట్టం ఉండేందుకు నీటిపారుదలశాఖ ప్రణాళిక సిద్ధం చేసింది. రామప్ప సరస్సులో యాసంగి తైంబదీ సమయంలో 2,251 ఎంసీఎఫ్‌టీ(మిలియన్ క్యూబిక్ ఫీట్)ల నీటి నిల్వ ఉంది. దాంతో రామప్ప ఆయకట్టుకు అవసరమైన 1280 ఎంసీఎఫ్‌టీలతో పాటు మిషన్ భగీరథ, ఇతర లోటుపాట్లకై 239 ఎంసీఎఫ్‌టీలకు నీటి పారుదల శాఖ అధికారులు అనుమతి ఇచ్చారు. రిజర్వాయర్ ఎగువ భాగంలోని నర్సంపేట పాకాల సరస్సుకు 1050 ఎంసీఎఫ్‌టీ, నల్లబెల్లి మండల శివారులోని రంగాయచెరువుకు ఫేజ్-3లోని ప్యాకేజీ 4 పైపులైను ద్వారా 200 ఎంసీఎఫ్‌టీ, భూపాలపల్లి జిల్లా గణపురం మండలంలోని వంగపెల్లి చెరువు, గణపసముద్రాలకు సాగునీటి కోసం గ్రావిటీ కెనాల్ ద్వారా 100 ఎంసీఎఫ్‌టీల నీటిని అందించాల్సిందిగా నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఇందుకు రామప్పలోకి 1084 ఎంసీఎఫ్‌టీ నీరు అవసరమని స్థానిక నీటిపారుదల శాఖ అధికారులు సమాచారం ఇవ్వడంతో ఈనెల 13న భీంఘన్‌పూర్ చెరువు నుంచి ఒకపైపు లైను ద్వారా గోదావరి జలాలను వదిలారు. దాంతో ఎగువ ప్రాంతాలకు నీటి తరలింపు ప్రక్రియ మొదలైంది. వచ్చిన నీరు వచ్చినట్లు పంపింగ్ జరిగినప్పటికీ రామప్పలో 10 ఇంచుల మేర నీటి మట్టం పెరిగింది.

# నిధులున్నా నిరుపయోగం!



సంగారెడ్డి :రెండేళ్లు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. చాలా చోట్ల రహదారులు, వంతెనలు శిథిలమయ్యాయి. ఆయా దారుల్లో రాకపోకలకు ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో ఎక్కడ గుంతలున్నాయో తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అలాంటి రోడ్లను బాగు చేసేందుకు ఫ్లడ్ డ్యామేజ్ రిపేరింగ్(ఎఫ్‌డీఆర్) కింద రాష్ట్ర ప్రభుత్వం గత డిసెంబరులో భారీగా నిధులు మంజూరు చేసింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. క్షేత్ర స్థాయిలో ఆయా పనులు చేసేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపకపోవడం సమస్యగా మారింది. కొన్ని చోట్ల పనులు మధ్యలోనే నిలిచిపోగా.. మరికొన్నింటికి ఇంకా టెండర్ల ప్రక్రియ పూర్తికాలేదు. సంగారెడ్డి, అందోలు, నారాయణఖేడ్, జహీరాబాద్, పటాన్‌చెరు, నర్సాపూర్(హత్నూర) నియోజకవర్గాల్లోని రహదారులు వానాకాలంలో కోతకు గురయ్యాయి. చాలా చోట్ల గుంతలు దర్శనమిస్తున్నాయి. ఆర్అండ్‌బీ పరిధిలో 43 రోడ్ల మరమ్మతులకు ప్రభుత్వం రూ.80.44 కోట్లు మంజూరు చేసింది. వీటితో పాటు వారధులు, కల్వర్టుల నిర్మాణాలకు నిధులిచ్చారు. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కేవలం 28 పనులకే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటికి అతీగతి లేదు. పంచాయతీరాజ్ విభాగంలోని పనులదీ ఇదే పరిస్థితి. రహదారులు, వారధుల పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడం లేదని సురేశ్(ఆర్అండ్‌బీ ఈఈ) జగదశ్వర్ (పీఆర్ ఈఈ) పేర్కొన్నారు. ఇప్పటికే పలుమార్లు టెండర్లు పిలిచామన్నారు. స్పందన లేకపోవడం సమస్యగా మారిందన్నారు. వారిని ఒప్పించి.. గత డిసెంబరు నుంచి ఇప్పటి వరకు కేవలం 28 పనులకే టెండర్ల ప్రక్రియ పూర్తయింది. మిగిలిన వాటికి అతీగతి లేదు. పంచాయతీరాజ్ విభాగంలోని పనులదీ ఇదే పరిస్థితి. రహదారులు, వారధుల పనులు చేపట్టేందుకు గుత్తేదారులు ఆసక్తి చూపడంపనులు చేయించేలా చర్యలు తీసుకుంటామని వివరించారు. హత్నూర మండలం దౌల్తాబాద్ నుంచి చిట్కుల్ వరకు 4.05 కిలో మీటర్ల రహదారి బలోపేతానికి రూ.1.40 కోట్లు మంజూరయ్యాయి. పలుమార్లు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకు రాలేదు. ి కంది మండలం కాశీపూర్ నుంచి దోభీపేట వరకు రోడ్డు పనులకు రూ. కోటి మంజూరయ్యాయి. ఇప్పటి వరకు 10 సార్లు టెండర్లు పిలిచినా ప్రయోజనం లేదు. ి సదాశివపేట మండలం నిజాంపూర్‌లో రహదారిని బాగు చేయడానికి రూ.70 లక్షలు నిధులొచ్చినా.. పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. ి రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో అయిదు వారధుల నిర్మాణానికి రూ.కోట్లలో నిధులు మంజూరయ్యాయి. మూడు వారధుల పనులకు టెండర్లు పిలిచారు. మరో రెండు పనులు చేపట్టడానికి గుత్తేదారులు ముందుకు రావడం లేదు. ఆయా పనులు చేపట్టేందుకు ప్రస్తుతం అనువైన కాలం. వానాకాలం నాటికి పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నా.. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కనిపించడం లేదు.

# గొర్రెల పంపిణీపై స్పష్టత కరవు



సంగారెడ్డి టౌన్: అయినప్పటికీ మాంసం దిగుమతి చేసుకోవాల్సి వస్తోంది. ఈ పరిస్థితి నుంచి ఎగుమతుల స్థాయికి చేరాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఇదే ఉద్దేశంతో గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా జీవాల పెంపకందారులకు శాశ్వత ఉపాధి కల్పించేందుకు వీలవుతోంది. జిల్లాలో గొర్రెల పెంపకందారుల సహకార సంఘాల్లో సభ్యులుగా ఉన్న 30,896 మందికి గొర్రెలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేశారు. 2017-18 నుంచి పంపిణీ కొనసాగుతోంది. నిధుల లేమితో పంపిణీలో జాప్యం జరుగుతోంది. ఇప్పటివరకు 19,178 యూనిట్లు మాత్రమే గ్రౌండింగ్ చేశారు. ఒక్కో యూనిట్‌లో 20 గొర్రెలు, ఒక పొట్టేలు ఉంటాయి. యూనిట్‌కు గతంలో రూ.1.25లక్షలు ఉండగా ఇటీవల రూ.50వేలు పెంచడంతో.. ఆ మొత్తం రూ.1.75 లక్షలకు చేరింది. యూనిట్ విలువ పెంపుతో ప్రభుత్వం 75శాతం.. అంటే రూ.1,31,250 రాయితీ కింద అందిస్తోంది. లబ్ధిదారుడు తన వాటా కింద డీడీ రూపంలో రూ.43,750 చెల్లించాల్సి ఉంటుంది. డీడీల విధానంలో మార్పులు చేశారు. లబ్ధిదారు బ్యాంకు ఖాతా నుంచే నేరుగా చెల్లింపుల విధానాన్ని మూడు నెలల కిందట తీసుకొచ్చారు. కొత్త విధానంలో 700 మంది లబ్ధిదారులు తమ వాటా కింద రూ.3.06కోట్లు చెల్లించారు. మూడు నెలలు దాటినా గొర్రెల పంపిణీ ఊసే లేదు. గొర్రెల యూనిట్ మంజూరైతే ఆర్థిక ఉన్నతికి బాటలు పడతాయన్న ఆశతో అప్పులు చేసి వాటాధనం చెల్లిస్తే గ్రౌండింగ్‌కు నిధులు విడుదల కాకపోవడంపై లబ్ధిదారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాటాధనం చెల్లించిన వారికి గొర్రెల పంపిణీ కోసం నిధుల విడుదల కావాల్సి ఉంది. నిధులు రాగానే గ్రౌండింగ్ ప్రక్రియకు చర్యలు తీసు కుంటాం. ఎవరు ముందు వాటాధనం చెల్లించారో వారికే ప్రాధాన్యం ఇస్తాం. అధికారుల బృందం, లబ్ధిదారుల ఆధ్వర్యంలో గొర్రెల కొనుగోలు ప్రక్రియ ఉంటుంది.

# చిత్తశుద్ధి లేని బల్దియా?




హుస్నాబాద్:హుస్నాబాద్ బల్దియాలో ఆదాయాన్ని పెంచుకునే అవకాశాలు మెండుగా ఉన్నా పాలకవర్గం పట్టించుకోవటం లేదు. ప్రభుత్వ పరంగా వచ్చే వివిధ గ్రాంట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. పుర సాధారణ నిధి నుంచి పారిశుద్ధ్య ఉద్యోగుల వేతనాలు, వీధి దీపాలు, నీటి సరఫరా నిర్వహణ, విద్యుత్తు బిల్లులకు సరిపోవడం లేదు. ఒక్కోసారి వేతనాలు ఇవ్వడానికి సాధారణ నిధిలో సరైన నిల్వలు లేక ఇతర గ్రాంట్ల నుంచి మళ్లిస్తున్నారు. ఆస్తి పన్నులు, వ్యాపార లైసెన్సులు, ఇంటి నిర్మాణ అనుమతి రుసుములు, అంగడి వేలం తదితరాల ద్వారా ఏటా రూ.2.50 కోట్ల ఆదాయం వస్తోంది. పూర్తిస్థాయిలో దృష్టి సారిస్తే రూ.3 కోట్లకుపైగా చేరుకునే అవకాశం ఉంది. కొందరు ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నా ఆస్తి పన్ను విధింపు ప్రారంభం కాలేదు. వీటిపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా పట్టణంలో దాదాపు 800 పైగా వ్యాపార దుకాణాలు ఉన్నాయి. వాటిలో యాభై శాతానికి పైగా వృత్తి వ్యాపార లైసెన్సులు లేవు. కేవలం బ్యాంకు రుణాలు, ఇతర వాణిజ్య పన్నుల ధ్రువీకరణ పత్రాలు పొందడానికి అవసరం ఉన్న వారే లైసెన్సులు తీసుకుంటున్నారు. గత రెండేళ్లుగా పురపాలిక పరిధిలో వివిధ రకాల షాపింగ్ మాల్స్, దుస్తుల దుకాణాలు, రెస్టారెంట్లు, బేకరీలు, ఆటోమొబైల్స్ ఏర్పాటు అయ్యాయి. వాస్తవానికి పురపాలిక నుంచి ట్రేడ్ లైసెన్సు పొందిన తర్వాతనే ప్రారంభించాలి. ప్రభుత్వ మార్గదర్శకాలు పాటించడం లేదు. పట్టణంలో మాంసం, చికెన్ సెంటర్లు దాదాపు 80 ఉన్నాయి. ఇందులో 70 శాతం వాటికి అనుమతుల్లేవు. అధికారులు పట్టించుకోవడం లేదు. ముఖ్యంగా మాంసం దుకాణాల నుంచి ప్రతిరోజు పశు వధశాల రుసుము వసూలు చేయాలి. పశువధశాల ఏర్పాటు చేయడంలో పాలకవర్గం నిర్లక్ష్యం వహిస్తోంది. పురపాలికకు ఆదాయంతోపాటు వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన మాంసం లభించే అవకాశం ఉంది. ఇటీవల ప్రతి జరిగే అంగడి వేలం రూ.కోటి వరకు రావాల్సి ఉండగా రూ.80 లక్షలకే పరిమితమైంది. వేలంలో పోటీ పెరిగితే మరో రూ.20 లక్షలకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పట్టణంలో హోర్డింగులు, డివైడర్లపై ఉండే స్తంభాలు ప్రచార బోర్డులపై అన్నిటికీ రుసుము వసూలు చేయాల్సి ఉంది. ఇష్టారాజ్యంగా ఏర్పాటవుతున్నాయి. ఇళ్ల స్థలాలకు సంబంధించి ఖాళీగా ఉన్నవాటిపై సెస్సు వసూలు చేసే అవకాశం ఉన్నా చేయడం లేదు. రెండేళ్ల క్రితం పలు చోట్ల ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరగగా తొలగించారు. సెల్ టవర్లకు సంబంధించి రుసుము వసూలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. దాదాపు 25 పైగా టవర్లు ఉన్నాయి. పలు ఆదాయ మార్గాలపై దృష్టి సారిస్తే పురపాలికకు మరో రూ.50 లక్షలకు పైగా ఆదాయం చేకూరనుంది. వివిధ రకాల లైసన్సుల జారీ, రుసుము వసూళ్లపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. ఇటీవల ట్రేడ్ లైసన్సుల జారీకి కొత్త విధానం వచ్చింది.

# పేదలకు భరోసా.. ఆసుపత్రులకు నిరాశ..!



ఖమ్మం :రోగులకు మెరుగైన వైద్యంతోపాటు ప్రభుత్వ సిబ్బందికి అదనంగా నగదు ప్రోత్సాహం అందించాలనేది ఉద్దేశం. దీంతో గతంలో మాదిరిగా కాస్త కష్టమైన చికిత్స కోసం ఇతర ప్రాంతాలకు తరలించకుండా వైద్యులు, సిబ్బంది స్థానికంగా నిర్వహిస్తూ బాధితులకు అవస్థలు, దూరభారం నుంచి ఉపశమనం కలిగిస్తున్నారు. ఈ లబ్ధిని సర్కారు ఆసుపత్రులు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉన్నా ప్రభుత్వం నుంచి ఆరు నెలలుగా నిధులు విడు దల కావడం లేదు. దీంతో ప్రభుత్వ ఉద్దేశం నీరుగారి పోతోంది. ఉమ్మడి జిల్లాలోని 27 ప్రభుత్వ, కార్పొరేట్ ఆస్పత్రులకు గతేడాది జులై నుంచి డిసెంబర్ వరకు రూ.25.44కోట్లు చెల్లించాల్సి ఉంది. ఇందులో ఖమ్మం జిల్లాకు సంబంధించి రూ.21.27 కోట్లు, భద్రాద్రి జిల్లాకు రూ.4.17కోట్లున్నాయి. గతంలో ఆరోగ్యశ్రీ పథకంతో పరిమితంగా చికిత్స అందించే అవకాశముండేది. ప్రస్తుతం దీనికి అదనంగా ఆయుష్మాన్ భారత్ జత చేరడంతో వందల రకాల వ్యాధులకు లబ్ధి పొందే అవకాశ ముంది. 32 విభాగాలకు సంబంధించి 1,668 రకాల వ్యాధులకు చికిత్స పొందవచ్చు. సాధారణ జ్వరం నుంచి గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ ద్వారా పొందవచ్చు. ఈ పథకం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ అమలు చేస్తుండటంతో ఓ వైపు బాధితులకు, మరో వైపు ఆసుపత్రి, సిబ్బందికి ప్రయోజనం చేకూరటంతో పాటు, మెరుగైన వైద్యం అందుతోంది. శస్త్రచికిత్సలు భారీగా పెరిగాయి. ఖమ్మం జిల్లాలో 17, భద్రాద్రి జిల్లాలో పది ఆస్పత్రుల్లో ఈ సేవలు అందుబాటులో ఉన్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సదుపాయం ఉన్నా లేకపోయినా చికిత్స అందిస్తారు. ఈ పథకం అమలుతో ఆసుపత్రి వైద్యులు, ఇతర సిబ్బందికి లబ్ధి చేకూరుతోంది. ఆసుపత్రి నిర్వహణకు ఆదాయం సమకూరుతుంది. దీంతో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో(వచ్చినా, రాక పోయినా) పాటు ఈ ట్రస్టు నుంచి వచ్చే డబ్బులు అదనంగా చేరతాయి. అభివృద్ధికి ఉపయోగపడతాయి. ఇటీవల ఆసుపత్రులకు అందించే నిధుల్లో కొంత జాప్యమైనా ఆరోగ్యశ్రీ ద్వారా వచ్చిన ఆదాయంతో కొంత ఉపశమనం కలిగేదని, కానీ ఆరు నెలలుగా నిధులు రాకపోవడంతో ఇబ్బందిగా ఉందని ఆసుపత్రుల పర్యవేక్షకులే తెలిపారు. బకాయిలు వస్తే ఆస్పత్రి అభివృద్ధి, నిర్వహణకు కేటాయిస్తాం. అవి రాకపోవడం వల్ల సిబ్బందికి వేతనాలు కూడా చెల్లించలేదు.

# దళిత బంధుతో ఆర్థిక అభ్యున్నతి





వీర్నపల్లి: ఒకప్పుడు వారంతా దినసరి కూలీలు. పొట్టకూటి కోసం రెక్కలు ముక్కలు చేసి కష్టపడే జీవితాలు వారివి.అయినప్పటికీ ఆ కుటుంబాలు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడేవి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు పథకం వారి స్థితిగతులను మార్చేసింది. జీతగాళ్లుగా పని చేసే వారిని ఈ పథకం యజమానులను చేసింది. నెల కష్టపడ్డా దొరకని భత్యం పక్షం రోజులలోపు సంపాదిస్తున్నారు. వీర్నపల్లి మండలం రంగంపేటలో 17 మందికి దళిత బంధు యూనిట్లు మంజూరయ్యాయి. వీరు దుకాణాలు నిర్వహిస్తూ ఆర్థిక స్వావలంబన సాధిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. నా భార్య పద్మతో కలిసి కూలీ పనులకు వెళ్లేవాడిని. ఆరోగ్యం సహకరించకపోవడంతో పనులు మానేసి ఇంటి వద్దనే ఉన్నా. తీసుకున్న అప్పులు తీర్చాలని డబ్బులు ఇచ్చిన వాళ్లు అడిగేవారు. దీంతో ఉపాధి నిమిత్తం కొడుకును విదేశాలకు పంపించాను. చిన్న డబ్బాలో దుకాణాన్ని పెట్టుకుని నడిపించేవాడిని. దళిత బంధు కింద ఆర్థికసాయం రావడంతో మా ఊరిలోనే షటర్ అద్దెకు తీసుకుని కిరాణ దుకాణాన్ని పెట్టుకున్నా. ప్రస్తుతం ఆర్థికంగా నిలదొక్కుకున్నాం. దుకాణాన్ని నడుపుతూ నా బిడ్డ పెళ్లి చేస్తానన్న నమ్మకం కలిగింది. కుటుంబ పోషణకు సిరిసిల్లలోని ఓ హొటల్‌లో 36 ఏళ్ల పాటు జీతం కోసం పని చేశాను. నా భార్య రాధ ఊరిలో కూలీ పనులకు వెళ్లేది. ఇద్దరం పని చేసినా మా కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు ఉండేవి. ఒక్కోసారి పిల్లలను బడి మాన్పించి పనికి తీసుకెళదామన్న ఆలోచన వచ్చేది. కరోనా కారణంగా హొటళ్ల మూసివేయడంతో తినడానికి డబ్బులుండేవి కావు. మా ఊరు రంగంపేటలో చిన్న టిఫిన్ సెంటర్ ప్రారంభించాను. తరవాత దళిత బం ధు కింద ఎంపిక కావడంతో జాగాను అద్దెకు తీసుకుని రేకులతో షెడ్డు వేసుకున్నా. మంత్రి కేటీఆర్ స్వయంగా మా హొటల్‌కు వచ్చి తినుబండారాలు రుచి చూసి మెచ్చుకున్నారు. మరో ఇద్దరికి ఉపాధి ఇవ్వాలని చూస్తున్నా. అన్నీ పోను నెలకు రూ. 40 వేల వరకు సంపాదిస్తున్నా. మాది రంగంపేట. మా ఆయన స్వామితో కలిసి రోజూ కూలీ పనులకు వెళ్లేదాన్ని. ఎండలో పొద్దాంత కష్టపడ్డా ఇంటి అవసరాలకు అప్పులు చేయాల్సి వచ్చేది. మా కుమారుడిని గల్ఫ్‌కు పంపిద్దామని అనుకుంటుండగా దళిత బంధు పథకానికి ఎంపిక కావడం,వీర్నపల్లి మండల కేంద్రంలో నిత్యావసర సరకులు విక్రయించే హొల్ సేల్ దుకాణాన్ని పెట్టుకున్నాం. మా ఆయన పొలం పనులు చూస్తుంటే, నేను, నా కొడుకు షాపులో ఉంటున్నాం. దళిత బంధు పథకంతో ఇప్పుడు మా కుటుంబం స్థిరపడింది.

# యాసంగి ధాన్యం సేకరణకు ప్రణాళిక



ఖమ్మం : జిల్లావ్యాప్తంగా యాసంగి సీజన్‌లో వరిసాగు విస్తీర్ణం పెరిగింది. రైతులు ధాన్యం సేకరణకు పౌర సరఫరాల సంస్థ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకు తగిన విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయటంతోపాటు సిబ్బంది నియామకం, రైస్ మిల్లులతో ఒప్పందం తదితర అంశాలపై కసరత్తు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ నివే దిక మేరకు జిల్లాలో యాసంగి సీజన్‌లో 82,305 హెక్టార్ల విస్తీర్ణంలో రైతులు వరి పంట సాగు చేస్తున్నారు. హెక్టారుకు 6.180 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని లెక్కించారు. ఈ మేరకు జిల్లాలో 5,08,645 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని, అందులో స్థానిక అవసరాలు, విత్తనాల కోసం నిల్వ చేయడం వంటివి పోగా మార్కెట్‌కు 4,34,018 మెట్రిక్ టన్నులు ధాన్యం వస్తుందని అంచనా వేశారు. ఇందులో రైస్ మిల్లర్లు 34,018 మెట్రిక్ టన్నులు కొనుగోలు చేస్తారని, మిగతా 4 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించాలని పౌరసరఫరాల సంస్థ నిర్ణయించింది. యాసంగి ధాన్యం సేకరణకు 234 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. డీఆర్డీఏ (ఐకేపీ- మహిళా సంఘాలు) 53, పీఏసీఎస్ (సొసైటీలు) 148, డీసీఎంఎస్ 29, ఏఎంసీల ఆధ్వర్యంలో 4 కొనుగోలు కేంద్రాలు నిర్వహించనున్నారు. 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కోటి గోనె సంచులు కావాల్సి ఉండగా, ప్రస్తుతం జిల్లాలోని 17 గోదాములు, ఎంఎల్ఎస్ పాయింట్లు, రేషన్ డీలర్ల వద్ద 55,02,632 అందుబాటులో ఉన్నాయి. మిగతా వాటిని తెప్పించే ఏర్పాట్లు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కావాల్సిన టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్స్, తేమ శాతం పరీక్షించే పరికరాలు, పురికోస, దబ్బళాలు వంటివి ఆయా కేంద్రాల్లో ఇప్పటికే అందుబాటులో ఉండగా ఇంకా తగిన అవసరాల మేరకు సరఫరా చేయనున్నారు.యాసంగిలో సేకరించిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలిస్తారు. మిల్లర్లు ధాన్యం మరపట్టి తిరిగిచ్చే బియ్యం నిల్వ చేసేందుకు జిల్లాలోని 12 గోదాముల్లో 78,389 మెట్రిక్ టన్నులు నిల్వ చేసేందుకు స్థలం అందుబాటులో ఉంది. జిల్లాలోని 57 రా రైస్ మిల్లులు, 7 బాయిల్డ్ రైస్ మిల్లులకు ధాన్యం అప్పగించనున్నారు. యాసంగిలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా నిర్ణయించాం. రైతులు కోరిన సమయంలో, పంట చేతికి వచ్చినపుడు ఆయా ప్రాంతాల వారీగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం. గోనె సంచుల నుంచి టార్పాలిన్లు సహా కావాల్సిన సామగ్రి ఆయా కేంద్రాలకు అందిస్తాం.

# నెలాఖరు లక్ష్యంగా పెరుగుతున్న జోరు



కరీంనగర్:కరీంనగర్ నుంచి సదాశివపల్లికి వెళ్లే తీగల వంతెన వద్ద అప్రోచ్ రోడ్డు పనుల్లో వేగాన్ని పెంచుతున్నారు. రూ.224 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇక్కడి పురోగతిని ర.భ.శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. మూడేళ్లుగా కొనసాగుతున్న ఈ వంతెనను ఈ నెలఖరులోగా పూర్తిచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నిధుల లేమితోపాటు ఇతరత్రా ఇబ్బందులు వెంటాడినా.. నిర్మాణాన్ని తుది దశకు తీసుకొచ్చారు. వచ్చే నెల 14న మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా వంతెనను ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నారు. మరో 9 రోజుల్లో ఈ ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో జిల్లా వ్యాప్తంగా ఈ వారంలో వివిధ శాఖల పర్యవేక్షణలో సాగుతున్న ప్రగతి పనుల్లో జోరు పెరగనుంది. గడిచిన మూడు, నాలుగు నెలల నుంచి 31 తుది గడువుగా నిర్ణయిస్తూ వేగాన్ని పెంచుతూ వస్తున్నారు. జిల్లా పాలనాధికారి ఆయా విభాగాల ఉన్నతాధికారుల సమావేశంలో స్పష్టమైన ఆదేశాలిచ్చారు. 2022-23 వార్షిక సంవత్సరం ముగుస్తున్నందున పెండింగ్‌లో ఉన్న వాటిని పూర్తిచేయాలనే హుకుం జారీ చేశారు. దీంతో ఇంజినీరింగ్ అధికారులు ఉన్నపళంగా కొసరు పనులను పూర్తిచేసే పనిలో బిజీ అయ్యారు. ముఖ్యంగా ర.భ.శాఖతోపాటు పంచాయతీరాజ్ అధికారులు ఈ విషయంలో దూకుడును చూపుతున్నారు. ర.భ.శాఖ జిల్లాలో కీలకమైన రహదారులతోపాటు కరీంనగర్ పట్టణంలో ముఖ్యమైన భవనాలను నిర్మించే బాధ్యతను భుజానకెత్తుకుంది. వీటితోపాటు రెండు పడకగదుల ఇళ్ల నిర్మాణం చేపడుతోంది. జిల్లా కేంద్రంలో రూ.51 కోట్లతో నూతన కలెక్టరేట్ నిర్మాణం తీరుని ఈ శాఖ పర్యవేక్షిస్తోంది. కొత్త కలెక్టరేట్ నిర్మాణం దాదాపుగా 50 శాతం పూర్తయ్యింది. కరీంనగర్‌లో రూ.కోటితో నిర్మిస్తున్న శాసన సభ్యుడి నివాస కార్యాలయం దీంతో ఇంజినీరింగ్ అధికారులు ఉన్నపళంగా కొసరు పనులను పూర్తిచేసే పనిలో బిజీ అయ్యారు. ముఖ్యంగా ర.భ.శాఖతోపాటు పంచాయతీరాజ్ అధికారులు ఈ విషయంలో దూకుడును చూపుతున్నారు. ర.భ.శాఖ జిల్లాలో కీలకమైన రహదారులతోపాటు పనులు దాదాపుగా ఈ నెలాఖరుతో పూర్తవుతాయి. షాదీఖానా, అంబేడ్కర్ భవనాలు మాత్రం నిర్మాణ దశలోనే సా..గుతున్నాయి. జిల్లాలోని దారులపై 7
చోట్ల నిర్మిస్తున్న పెద్ద వంతెనలు దాదాపుగా పూర్తికావొచ్చాయి. కరీంనగర్, చొప్పదండి, హుజూరాబాద్, మానకొండూర్ నియోజకవర్గాల్లో ఈ నెలాఖరులోగా 59 ముఖ్యమైన రోడ్లను తారుతో ఏర్పాటు చేయాలని భావించారు. ఇందులో 26 టెండర్ల దశలో ఉండగా.. 33 ప్రగతి దశలో ఉన్నాయి. కొన్నింటినైనా చివరి వరకు పూర్తిచేయాలనే జోరుని చేతల్లో చూపిస్తున్నారు. పంచాయత్‌రాజ్ శాఖ పర్యవేక్షణలోనే జిల్లాలో ఎక్కువగా పనులు జరుగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరంలో 12,258 పనులకు సంబంధించి రూ.988.57 కోట్లతో వివిధ రకాల అభివృద్ధి ఫలాలను పల్లెల్లో, పట్టణాల్లో అందించాలని భావించారు. ఇప్పటి వరకు రూ.382.31 కోట్ల వ్యయంతో 6,605 పనులు పూర్తయ్యాయి. మరో 1,200 పనులు ప్రగతి దశలో ఉన్నాయి.

# పనులు చేస్తున్నా పస్తులేనా..?



ఖమ్మం:గ్రామ పంచాయతీల్లో పనిచేసే మల్టీపర్పస్ వర్కర్ల పరిస్థితి దయనీయంగా మారింది. వీరికి నెలల తరబడి వేతనాలందడం లేదు. సాధారణ నిధుల నుంచి జీతాలు చెల్లించాలనుకుంటే 3, 4 నెలల సమయం పడుతుండగా.. పీఎఫ్ఎంఎస్, ఎస్ఎఫ్‌సీల్లో డబ్బులున్నా సకాలంలో వేతనాలు అందకపోవడంతో మల్టీపర్పస్ కార్మికుల కుటుంబాలు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. ఖమ్మం జిల్లాలోని 589 పంచాయతీల్లో 2,300 మంది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 479 పంచాయతీల్లో 1,600 మంది మల్టీపర్పస్ కార్మికులు పనిచేస్తున్నారు. జనాభా 500 మంది ఉన్న గ్రామాలకు ఒక్కరు, 1,000 లోపు ఉన్న గ్రామాల్లో ముగ్గురు, ఆపైన జనాభా కలిగిన గ్రామాల్లో నలుగురు, ఐదుగురు చొప్పున కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ.8,500 వేతనమందాలి. గతంలో పంచాయతీలకు ప్రభుత్వం ప్రతినెలా జమచేస్తున్న నిధుల్లోంచి ముందుగా మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు చెల్లించేవారు. కొన్ని పంచాయతీల్లో మూడు నెలలుగా, ఇంకొన్నిచోట్ల ఐదు నెలలుగా కార్మికులకు వేతనాలందడం లేదు. కార్యదర్శులు చెక్కులు ఇస్తున్నా చెల్లుబాటు కాకపోవడం వల్ల కార్మికుల బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమకావడం లేదు. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులు పంచాయతీల ఖాతాల్లో మూలుగుతున్నా వాటిపై ఫ్రీజింగ్ కొనసాగుతుండటం వల్ల ఈ దుస్థితి దాపురిస్తోంది. సాధారణ నిధిని కోశాగారాల్లో జమచేస్తున్నా డ్రా చేయలేని పరిస్థితులు నెలకొన్నాయి. పంచాయతీల్లో మల్టీపర్పస్ కార్మికులు ట్రాక్టర్లపై ఇంటింటికీ తిరుగుతూ చెత్త సేకరిస్తారు. తడి, పొడి చెత్త వేరుచేసి డంపింగ్ యార్డులకు తరలిస్తారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, నీటి ట్యాంకులు, మురుగుకాల్వలు శుభ్రం చేస్తారు. గ్రామాల్లో తాగునీటి సరఫరా బాధ్యతలు చూస్తారు. బ్లీచింగ్ చల్లడం, ఫాగింగ్, పంచాయతీ పరిసరాలను శుభ్రం చేయడం వంటి పనులతో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఏదో ఒక పనిలో నిమగ్నమవుతున్నారు. ఇంత చేసినా సకాలంలో వేతనాలు అందకపోవడంతో కుటుంబాల పోషణ క్లిష్టంగా మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పులపాలై ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని చెబుతున్నారు. 28 ఏళ్లుగా పంచాయతీలో కార్మికుడిగా పనిచేస్తున్నాను. జీతాలందక మూడు నెలలవుతోంది. కుటుంబ పోషణ ఇబ్బందిగా మారింది. నెలవారీగా వేతనం చెల్లిస్తేనే పూట గడుస్తుంది. ప్రభుత్వం స్పందించి సకాలంలో వేతనాలందేలా చూడాలి. మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. నెలకు మాకొచ్చేది రూ.8,500 మాత్రమే. ఆ వేతనంతో కుటుంబం గడవటం గగనమైంది. ఆ డబ్బులూ నెలవారీగా రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. నిత్యావసర సరకులు కొనుగోలు చేయడం కష్టంగా మారింది.

# ఏటా తగ్గుతున్న పీఎం కిసాన్ లబ్ధిదారుల సంఖ్య



ఆదిలాబాద్ :పట్టా పాసుపుస్తకం పొందిన రైతుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో చేర్చకపోవడం, నిబంధనల మేరకు కొంత మంది రైతుల పేర్లను తొలగించడంతో పీఎం కిసాన్ యోజన కింద సాయం పొందే రైతుల సంఖ్య తగ్గిపోతోంది. రైతుబంధు పథకం మాదిరిగానే.. కేంద్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంగా ఏటా ఎకరానికి రూ.2 వేల చొప్పున మూడు విడతల్లో రూ.6 వేలు పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది. జిల్లాలో చాలా మంది రైతులకు పీఎం కిసాన్ యోజన కింద రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కావడం లేదు. ఎందుకు రావడం లేదనేవివరాలను మండల, జిల్లా స్థాయిలో చెప్పేవారే లేరు. ఇలా చాలా మంది రైతులు డబ్బులు జవకాక ఆందోళన చెందుతున్నారు. కేంద్ర ప్రభుత్వం 2018 ఫిబ్రవరి 1న పీఎం కిసాన్ యోజన పథకాన్ని ప్రవేశపెట్టింది. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు 13 దఫాలుగా రైతులకు సాయం అందింది. రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా పట్టా పాసు పుస్తకం ఉన్న ప్రతి రైతుకు కాకుండా కొన్ని నిబంధనల మేరకు పీఎం కిసాన్ నిధులు జమ అవుతున్నాయి. గతేడాది కొత్తగా పథకం కింద నగదు పొందాలంటే ప్రతి రైతు ఈకేవైసీని చేసుకోవాలని సూచించింది. ఇందుకు మూడు నెలలు గడువు ఇచ్చింది. అవగాహన లేని రైతులు కొంత మంది ఇప్పటి వరకు ఈకేవైసీని సమర్పించలేదు. 90 శాతం పూర్తి చేసుకున్నా.. కొంత మంది రైతుల ఖాతాల్లో నిధులు జమ కాకపోవడం పట్ల వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రైతుల ఖాతాల్లో కాకుండా కుటుంబీకుల ఖాతాల్లో జమ కాగా,మరి కొంతమందికి జమ చేసినట్లుగా సంక్షిప్త సందేశం వచ్చినా బ్యాంకుఖాతాల్లో నిధులు జమ కాలేదు. ఈ విషయమై ఎవరిని సంప్రదించాలో తెలియని పరిస్థితి ఉంది. కొత్తగా పట్టాపాసు పుస్తకాలను తీసుకున్న రైతులు 10 వేల మందికి పైగా ఉన్నారని అధికారులు అంటున్నారు.

## పోషకాహారం..చిన్నారులకు ఆరోగ్యం

ఆదిలాబాద్: చిన్నారుల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. వారిలో ఎదుగుదల లోపాలు లేకుండా పలు పథకాలను అందిస్తు న్నాయి. పోషణ లోపాలు లేకుండా కేంద్రాల ద్వారా పౌష్టికాహారాన్ని పంపిణీ చేస్తోంది. చిన్నారుల సంక్షేమానికి రూ.కోట్ల నిధులు ఖర్చుచేస్తున్నా క్షేత్రస్థాయిలో లోపాలు బయటపడుతున్నాయి. ఈ నేపథ్యంలో పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించాలని పోషణ్ అభియాన్ పేరిట ప్రభుత్వం పోషణ సంబరాలకు శ్రీకారం చుట్టింది. ఈ నెల 20 నుంచి 3వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించింది. ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, పాఠశాలల భాగస్వామ్యంతో చైతన్యం తీసుకొచ్చేలా 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను ని ర్వహించనున్నారు. చిరుధాన్యాలు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వైద్యులు సైతం వీటిని తీసుకోవాలని సూచిస్తున్నారు. వీటి ప్రయోజ నాలు, వినియోగంపై మరింత చైతన్యం తీసుకొచ్చేలా పోషణ పక్షోత్సవా ల్లో సదరు అంశానికి ప్రాధాన్యమిచ్చారు. దీనిపై అవగాహన కార్యక్ర మాలు చేపట్టనున్నారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**